సంపుటం 13 సంచిక 252 రిజిష్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 12-10-1960 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101267

పోలీస్‌కానిస్టేబిల్స్ అందరికీ గృహవసతి

న్యూఢిల్లీ, అక్టో 11: పోలీసు కానిస్టేబిల్స్ అందరికీ గృహవసతిని కల్గించాలనీ, పబ్లిక్ వర్క్సు శాఖలో పోలీసు వర్క్సుకు ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలనీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించినది. కేంద్రం యిచ్చే సహాయం అదనపు సహాయమనీ, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లలో ప్రతి ఏటా కొంత మొత్తాన్ని యిందుకు కేటాయించాలనీ కేంద్రం కోరింది. గత ఐదేండ్లలో రాష్ట్రాలకు కేంద్రం 11 వ్వర కోట్ల రూపాయల ఋణాన్ని యిందుకై యిచ్చింది. 1959-60 లో ఆ ఋణం రు. 8 కోట్లవరకూ ఉంది.

అకాలీలపై కాల్పులు : ఒకని మృతి

పాటియాలా, అక్టో 11: నేటిసాయంత్రం యిక్కడొక పోలీసు పార్టీని ఎదుర్కొన్న సుమారు 2వేలమంది అకాలీలనుండి తమనుకాపు రక్షించుకొనేనిమిత్తం సీనియర్ పోలీస్ ఉద్యోగులు కాల్పులు జరపగా ఒకడు చనిపోవడం, మరోముగ్గురికి తుపాకిగాయాలు తగలడం జరిగింది. పోలీసు సూపరింటెండెంట్ ధరంసింగ్‌తో సహా 19 గురు పోలీసు ఉద్యోగులకు కత్తిగాయాలు తగిలినవి. ఆర్గురు అకాలీలు గాయపడినారని అధికారికంగా పేర్కొనబడింది ఫటిండా జైలు సంఘటనలపై అకాలీదళ సానుభూతిపరులు నేడు హర్తాళ్ జరిపి కత్తులుధరించి ఊరేగింపుజరిపారు. అందులో కొందరు పోలీసులపై దాడిచేశారు.

సమితి ప్రతినిధి శ్రీ దయాల్ చే మొబుటు అట్టిమేటం త్రోసివేత

కొత్తగూడెం సమీప గ్రామాలలో ముడి ఇనుము

భారత భూగర్భ పరిశోధకుల అంచనా

న్యూఢిల్లీ, అక్టోబర్ 11

భారత భూగర్భశాస్త్రపరిశోధన బృందంవారు ఆంధ్ర ప్రదేశ్‌లోనికొత్తగూడెంసమీప గ్రామాలలో ముడిఇనుపగనులగురించి 1957-58లో ప్రారంభ సర్వే జరిపిరి.

నీలాంచ గ్రామానికి రెండుమైళ్ల దూరానదక్షిణంవైపుకొండపై దక్షిణ భాగంలో బాగా పరిశోధన జరిగింది. అక్కడ మిశ్రితమయిన ముడిఇనుము ఉంది.

ఇనువగనులలో 330,000టన్నులు, అక్కడక్కడా 92,920 టన్నుల ముడిఇనుము ఉన్నట్లు అంచనా వేయబడింది.

ఊట్లు, తత్రాయిపల్లి, గోపాలపూర్ గ్రామాలకు పశ్చిమంగా ఉన్న కొండలలో లోగ్రేడు ముడిఇనుము 22 శాతం ఇనుముగల మేగ్నెటైట్-హెమటైట్ రూపంలో ఉంది. అక్కడ 4 కోట్లటన్నుల నిల్వలున్నట్లు అంచనా వేయబడింది.

భూగర్భ పరిశోధకులు రాష్ట్రములోని యితర ప్రాంతాలలో కూడ సర్వే జరపాలనుకొంటున్నారు.

తపాలా పరిశోధన కేంద్రం

ఏర్పాటుకై అధికారుల చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 11

నేటినుండి మూడు రోజులపాటు ఇచ్చట జరుగనున్న తపాలాశాఖఉన్నతాధికారుల సమావేశంలో పోస్టుశాఖ వారు అతి సమర్థవంతంగా పని చేయుటకు వీలుగా అభివృద్ధి పద్ధతులను కనుగొనుటకు ఒక పరిశోధన కేంద్రాన్ని యేర్పాటుచేసేవిషయమై చర్చిస్తారు.

ఈ మధ్య జరిగిన కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెకారణంగా ఉత్పన్నమైన సమస్యలకు, ఈమధ్యనే లోకసభలో హోంమంత్రిచే ప్రకటింపబడినట్లు "వైట్ వే కౌన్సిల్" పద్ధతిలో ఒక సమాలోచన వ్యవస్థ యేర్పాటు కానున్న విషయాన్ని గురించి ఈ సమావేశంలో చర్చించెదరు.

మెయిల్ సర్వీస్‌ను పునర్ వ్యవస్థీకరించుట, సర్కిల్ కార్యాలయాలలో సంక్షేమ సంఘాల నేర్పరచుట, కష్టించి పనిచేయుటకువీలుగాప్రోత్సాహకరంగా వుండుటకు కొన్ని పద్ధతులను ప్రవేశపెట్టు విషయమైకూడ ఈ సమావేశంలో చర్చించెదరు.

స్థానికసంస్థలలో లాటరీ పద్ధతి ఎన్నికలు

ఆచార్య రంగా సూచన

విజయవాడ, అక్టో 11

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్.జి.రంగా నేడిక్కడ విలేఖరులగోష్ఠిలోముచ్చటిస్తూ వచ్చే జనరల్ ఎన్నికలకు ముందు ఆరుమాసాలపాటు కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పార్టీప్రభుత్వాలు గాక అజమాయిషీప్రభుత్వాలే ఉండాలనే తమపార్టీవాదాన్ని పునరుద్ఘాటించారు.

స్థానికసంఘాలు,సహకారసంఘాలు వివిధ సాంఘికసంస్థలకు ప్రభుత్వం సమకూర్చే డబ్బు సద్వినియోగం అయేటట్లు ఆయాసంస్థలపనిని పర్యవేక్షించి, సహాయంచేయడానికి ప్రతి రాష్ట్రంలో రాజకీయేతర కమిషన్ నెలకొల్పబడాలని రంగాసూచించారు.

స్థానికసంస్థల ఎన్నికలలో పార్టీ రాజకీయాలు కూడవనే శ్రీమన్నారాయణ సూచనను ఆహ్వానించారు.

లాటరీలద్వారా స్థానికసంస్థలలో అధ్యక్ష, ఉపాధ్యక్షులన్ని ఎన్నుకోడంద్వారా రాజకీయాలకు స్వస్తి చెప్పవచ్చునన్నారు. సహకారసంఘాలు, దేవాదాయ ట్రస్టీల ఎన్నికలలోకూడ లాటరీపద్ధతిని ప్రయోగించాలన్నారు. దీనివలన అధికారపక్ష పాలబల్యం తగ్గుతుంది.

పంజాబ్‌లో అకాలీలపై ప్రభుత్వం దౌర్జన్యాలు జరుపుతున్నదనీ, జైలు అధికారుల ప్రవర్తనపైగాక రాష్ట్ర రాజకీయ నాయకత్వంపై విచారణ జరగాలనీ అన్నారు. (పి.టి.ఐ.)

ఆంధ్ర ప్రదేశ్ పోలీసు క్రీడా సప్తాహం నవంబర్ 18 నుండి 19వరకు జరగుతాయి. ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ, టెన్నిస్, కుస్తీపోటీలు గోషామహల్ స్టేడియంలో నిర్వహించబడుతాయి.

మౌలానా అబుల్ కలాం

ఆజాద్ స్మారకనిధి సంఘం ఈ నెల 13 వ తేదీన సాయంత్రం 5 గంటలకు రెడ్‌హిల్స్‌లోని ఇండియన్ కాన్‌ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్క్‌వారి ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అధ్యక్షతన జరుగును.

విస్మయానందములు!

మైసూరు, అక్టో 11

శోకపూరితమైన హృదయముతో తనప్రియమైనభార్యకు అంత్యక్రియలు చేసే ప్రయత్నములో ఉన్న కాలయ్య మరొకరి భార్య మృతదేహాన్ని తీసుకొని వచ్చినట్లు తెలుసుకొని ఆశ్చర్యపోయాడు.

అదే సమయానికి ఆసుపత్రి నుండి తిరిగివచ్చిన అతనిపిల్లలు కూడ మృతదేహం ముఖంపై వస్త్రాన్ని తొలగించి చూచి ఆశ్చర్యపోయారు. అంతా ఆసుపత్రికి వెళ్ళి చూస్తే కాలయ్యభార్య ఒక మంచంపై విశ్రాంతి తీసుకొంటున్నది.

ఒకే వయస్సు, ఒకేపేరుగల యిద్దరు స్త్రీలు అదే వార్డులో ఉండటంవలన అందొక స్త్రీ మరణ వార్తను మరొక స్త్రీ భర్తకు ఆసుపత్రి అధికారులు పొరబాటున తెలియజేయడం వలన యీ చిక్కు ఏర్పడింది.

గజ్వేలు పంచాయత్ సమితి ఎన్నికలు

అధ్యక్షుడుగా శ్రీ ఎం.భీమిరెడ్డి గెలుపు

గజ్వేలు. అక్టో 11

గజ్వేలు పంచాయతీసమితి అధ్యక్ష పదవికి అధికార పక్ష అభ్యర్థి శ్రీ ఎం. భీమిరెడ్డి నిన్న జరిగిన ఎన్నికలలో ఎన్నుకోబడ్డారు. వీరితో పోటీచేసిన ఫ్రంట్ అభ్యర్థి శ్రీ రంగారెడ్డికి కమ్యూనిస్టులు బలపరిచినప్పటికీ అపజయం ఎదురైంది.

ఉపాధ్యక్షులుగా శ్రీ వెంకట నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. (ప్ర. వి.)

పారిశ్రామిక, వ్యవసాయ పథకాల సమన్వయం

అవసరమని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్: నేడే ఢిల్లీకి ప్రయాణం

హృషీకేశ్, అక్టో 11

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు నేడిక్కడ పి. డబ్ల్యు. విశ్రాంతి భవనంలో విలేఖరులతో ముచ్చటిస్తూ సరిహద్దు ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందడానికి పారిశ్రామిక, వ్యవసాయ పథకాల సమన్వయం అవసరమన్నారు.

సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాన్ని సత్వర పరచడానికి ప్రభుత్వ శక్తికొలదీ కృషి చేస్తున్నదన్నారు. ఉత్తరప్రదేశ్, హిమాచల ప్రదేశ్‌లలో కొత్తజిల్లాల్ని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించినదన్నారు.

యాత్రా కేంద్రాలు భారతదేశ ఐక్యతకు చిహ్నాలుగా ఉన్నవన్నారు. ఈ కేంద్రాల్ని పరిపోషించాలన్నారు.

దేశ సమైక్యతకు పాటుపడాలని ఆయన పత్రికలకు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందురాష్ట్రపతిచారిత్రాత్మకమయిన భారత మందిర్‌లో 50 నిముషాలపాటు ప్రార్థనలు జరిపారు.

ఆతర్వాతరాష్ట్రపతి హరిద్వార్‌కు బయలుదేరి వెళ్లారు.

హరిద్వార్‌లో స్వాగతం

హరిద్వార్, అక్టో 11: రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ హృషీకేశ్ నుండి నేడిక్కడికి రాగానే ఆయనకు ఘనమయిన స్వాగతమివ్వబడింది.

సాయంత్రం రాష్ట్రపతి గంగాకాలువ హెడ్‌వర్క్సును సందర్శించారు.

ఆయన రేపు సాయంత్రం ఇక్కడి నుండి బయలుదేరి గురువారం ఉదయం ఢిల్లీచేరుకొంటారు.

మశూచి నిర్మూలన కార్యక్రమం

టీకా మందుఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 11

మశూచి నిర్మూలనకు టీకా మందును ఉత్పత్తిచేసే వివిధ సంస్థలకు 1960-61 లో పూర్తిగా కేంద్రసహాయమివ్వాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. తృతీయ పంచవర్షప్రణాళికలో ప్రారంభించిన మశూచి నిర్మూలన కార్యక్రమ నిర్వహణకు అవసరమైన టీకా మందు సప్లైను పెంపొందించే ఉద్దేశంతో యీనిర్ణయం చేయబడింది. ఆది ప్రారంభించిన తరువాత మూడు సంవత్సరాలుగా ఆ కార్యక్రమం పూర్తికావలసి వుంది.

మశూచి నిర్మూలన కార్యక్రమము రెండు దశల్లో అమలు జరుగుతోంది. మొదటిది: కార్యక్రమంరూపొందించి అవసరమయిన సాధన సామగ్రిలు తెప్పించుకోవడం, రెండవది: టీకాల కార్యక్రమం నిర్వహించడం. ఇప్పుడు టీకాల మందు ఉత్పత్తి చేస్తున్న సంస్థలకు ఆ ఉత్పత్తిని పెంపొందించేందుకు అదనపు పౌకర్యాలు కల్పించడము మొదటి దశలో భాగం.

ప్రస్తుతం దేశంలో 11 రాష్ట్రాల్లో 13 సంస్థలలో టీకాల మందు ఉత్పత్తి అవుతోంది. వాటి మొత్తం ఉత్పత్తి శక్తి దాదాపు ఏడున్నరకోట్ల మోతాదులు (ప్రమాణమైన). 1961 లో 43 కోట్లకు పెరుగనున్న జనాభాకు పూర్తిగా టీకాలు వేయాలంటే, దాదాపు 25 కోట్ల మోతాదులటీకాల మందు అవసరమవుతుంది.

విశాఖ జిల్లాలో మిడతల ప్రవేశం

శ్రీకాకుళం, కర్నూలు, మెదక్, మహబూబ్ నగరం, ఆదిలాబాద్ జిల్లాలలో జాగ్రత్తలు

హైదరాబాద్, అక్టో 11

అక్టోబరు 9న తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించిన మిడతలదండు నిన్న తిరిగి ప్రయాణమై కోతనదూరువద్ద జిల్లా సరిహద్దుదాటి విశాఖపట్నంజిల్లా నర్సీపట్నం తాలూకాలో ప్రవేశించినవని అధికారికంగా ప్రకటించబడింది.

గుల్బర్గాలో దిగకుండా అక్కడ ఎగిరే మిడతలు తూర్పు, దక్షిణ దిశలుగా వెడుతున్నవని మైసూరురాష్ట్రం నుండి సమాచారము చేరింది. అవి కర్నూలు, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు వెళ్ళవచ్చు. అందువలన మిడతలుప్రవేశిస్తే తగుచర్యలు తీసుకోడానికి అప్రమత్తులై ఉండవలసిందిగా ఆయాజిల్లాల కలక్టర్లు, వ్యవసాయోద్యోగులకు హెచ్చరించబడింది.

ఆదిలాబాద్ జిల్లాలో మిడతలు లేవని అక్కడినుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్, యితర ఉద్యోగుల సహాయంతో తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలో మిడతల్ని తరిమే కృషిలో నిమగ్నులైనారు. అవి మొక్కలపై స్థిరపడకుండాఉండడానికి ఏమిచేయాలో రైతులకు చెప్పడం జరుగుతున్నది. రాత్రి అవి విశ్రమించేటప్పుడు వాటిని ఎలా నాశనంచేయాలో చెప్పబడింది.

మిడతలు ఉత్తరదిశలో వెడుతున్నందున శ్రీకాకుళం జిల్లాకలక్టర్‌కు, జిల్లా వ్యవసాయశాఖాధికారికి హెచ్చరికచేయబడింది. మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలకు కూడా తెలుపబడింది.

సరిహద్దు జిల్లాలలోనేగాక రాష్ట్రములోని యితర జిల్లాలలో కూడా మిడతలసమస్యపై తగు జాగ్రత్త గైకొనబడుతున్నది. (పి.టి.ఐ.)

దక్షిణాఫ్రికా జబ్బువల్ల 172 గుర్రాల మృతి

టీకాలమందు కొరతగా ఉన్నదట

హైదరాబాదు, అక్టో 11

దక్షిణాఫ్రికా గుర్రపు జబ్బు మూలముగా తెలంగాణ ప్రాంతపు 7 జిల్లాలలో యిప్పటికి 172 గుర్రాలు చనిపోయాయని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా॥ పి.ఎం.ఎన్.నాయుడు తెలిపారు.

ఈ జబ్బును పూర్తిగా తొలగించడానికి చర్యలు గైకొనబడుతున్నాయనీ 3 వేల గుర్రాలకు టీకాలు వేయబడ్డాయనీ మందు కొరతగా ఉన్నందున మరో 5 వేల టీకాలకుసరిపడే మందుకై ఢిల్లీకి వ్రాశామనీ ఆయన చెప్పారు.

ఈ జబ్బుసోకిన గుర్రాన్ని చంపివేసి దాని యజమానికి నష్టపరిహారం ఇవ్వడానికి జిల్లా అధికారులకు అధికారాలు ఇవ్వబడ్డాయి.

జంటనగరాల్లో అయితే గుర్రాల యజమానులు సహకరించడం లేదనీ వారు తమ దృక్పథాన్ని మార్చుకోగలరని ఆశిస్తున్నాననీ శ్రీ పి. ఎం. ఎన్. నాయుడు అన్నారు.

జబల్‌పూర్‌లో వీధి రోమియోల సమస్య

జబల్‌పూర్, అక్టో 11

పెరిగిపోతున్న వీధి రోమియోల సమస్యా పరిష్కారానికి పౌర సంఘాన్ని నెలకొల్పాలని పోలీసు సూపరింటెండెంటు శ్రీ దేశ్‌ముఖ్ మేయరు, పురప్రముఖుల సమావేశంలో నేడు సూచించారు.

వీధి రోమియోలపైతీసుకొనే చర్యలు, వారిపై కేసులు నడపడము గురించి ప్రజా సహకారం అవసరమని కూడ ఆయన అన్నారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదం

శాంతియుత పరిష్కారమే గత్యంతరమని చైనా ప్రధాని అభిప్రాయమట

రంగూన్, అక్టో 11

ఇండియా-చైనా సరిహద్దు వివాదానికి శాంతియుత పరిష్కారంతప్ప గత్యంతరంలేదని చైనాప్రధానితనతో పదేపదే వక్కాణించినట్లు బర్మా ప్రధాని యును నేడన్నాడు. ఇటీవలగా యును చైనాకు వెళ్ళివచ్చాడు.

విలేఖరుల గోష్ఠిలో పాల్గొంటూ యును భారత ప్రధాని శ్రీ నెహ్రూ కూడా శాంతియుత పరిష్కారాన్నే కోరుతున్నట్లు తెలిపాడు.

బర్మాతో సరిహద్దు వివాదం విషయంలో కూడా మొదట తీవ్రత ఉండేది, కాని పరిష్కారానికి అరేళ్ళు పట్టింది. మరి ఇండియా - చైనా సరిహద్దు వివాదం ఏడాదిక్రిందటిదే కదా అని యును అన్నాడు.

నెహ్రూతో సంభాషణలకై యును త్వరలో ఢిల్లీకివెళ్ళనున్నారు.

నదీజలాల పంపిణీ : ఆంధ్రప్రదేశ్ వైఖరి

ప్లానింగ్ కమిషన్ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రభృతుల వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 11

ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ సి. ఎం. త్రివేదీ, శ్రీ ఖోస్లానుకలసి కృష్ణా గోదావరి నదుల జలాల పంపిణీ విషయమై ఆంధ్రప్రదేశ్ వైఖరిని వివరించారు.

ఢిల్లీ నుండి నేడిక్కడికి తిరిగివచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేఖర్లతో మాట్లాడుతూ1951ఒప్పందాన్ని పాటించాలనీ, దాన్ని సవరించే ప్రశ్నను 25 ఏండ్ల తరువాతనే పరిశీలించాలనీ స్పష్టపరిచామన్నారు. ఆఒప్పందంకుదిరి 10 సంవత్సరాలైనా కాలేదు.

35 కోట్ల శ్రీశైలం హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజక్టు రాష్ట్ర తృతీయ పంచవర్షప్రణాళికలోచేర్చబడినదనీ దాన్ని గాని రు. 15 కోట్లు పోచంపాడు ప్రాజక్టును గాని చేపట్టడంలో అవరోధం ఏమీ ఉండదనుకుంటున్నాననీ ఆయనన్నారు.

కాశ్మీరు ఆహారపరిస్థితిలో అభివృద్ధి

జమ్మూలో ధాన్యం రవాణాల నిషేధాలు తొలగిస్తూ

బక్షీ ప్రకటన

శ్రీనగర్, అక్టోబర్ 11

కాశ్మీర్‌లో ఆహార పరిస్థితి అభివృద్ధి చెందినందున నవంబరు 1 నుండి జమ్మూ రాష్ట్రంలో ఆహారధాన్యాల రవాణాపైగల నిషేధాలు తొలగింపబడగలవని జాతీయ మహాసభ మూడు దినాల కార్యక్రమాలను ముగిస్తూ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ప్రకటించాడు.

బక్షీ ప్రకటనకు సభలో హర్షధ్వానాలు చెలరేగాయి. మూడో ప్రణాళికను ఇంటింట ప్రచారము జరిపి దాని విజయానికి తోడ్పడవలసిందిగా బక్షీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశాడు.

లుముంబానుఅరెస్టుచేయడానికి వీలులేని పరిస్థితి

కాంగో రాజధానిలో తిరిగి ప్రతిష్టంభన

లియోపాల్డువిల్లి, అక్టోబర్ 11

మాజీప్రధాని లుముంబాకు రక్షణకల్పిస్తూ అతని ఇంటి చుట్టూ గల ఐక్యరాజ్యసమితి సైన్యాల్ని నేటి మధ్యాహ్నం 3 గంటలలోగా ఉపసంహరించుకొని లుముంబా అరెస్టుకు అవకాశం కల్పించవలసిందని కల్నల్ మొబుటు జారీచేసిన అట్టిమేటంను కాంగోలోని సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాల్ త్రోసివేశారు.

ఐక్యరాజ్యసమితి ఎట్టిఅట్టిమెటంను అంగీకరించదనీ, కాంగో కలతల పరిష్కారానికై ఏఅంశంపైనన్నా చర్చలకు సిద్ధంగాఉంటుందనీ శ్రీ దయాల్ మొబుటుకు తెలియజేశారు.

సమితి రక్షకదళాల్ని త్రోసుకొని లుముంబా ఇంటిలో ప్రవేశించి అతనిని అరెస్టుచేయాలని మొబుటు సంకల్పిస్తే దెబ్బకుదెబ్బ దీయాలని సమితి సైనికసలహాదారుడు సమితిసైన్యాలకు ఉత్తర్వు జారీచేశాడు.

సమితి తన రక్షకదళాల్ని ఉపసంహరించుకొనకుంటే తానుయితరచర్యలు తీసుకోవలసి వస్తుందని మొబుటు హెచ్చరించాడు. ఇతరచర్యలంటే సమితి దళంతో తలబడటమేనని భావించబడుతున్నది.

దేశంలో తన అధికారానికి అడ్డు తగులుతున్నందునలుముంబానుఅరెస్టు చేయాలని మొబుటు సమితి సైనిక సలహాదారునికి చెప్పారు. అయితే సమితి దేశంలోని యితర రాజకీయ పక్షాలకు వ్యతిరేకంగా జోక్యం చేసుకోదని అన్నారు.

మొబుటు విప్లవ ప్రభుత్వాన్ని, పార్లమెంటరీ విధానాలతో నిమిత్తం లేకుండా లుముంబాను అరెస్టు చేసే అతనివాక్కును ఆయనగుర్తించనిరాకరించారు. జెదిరింపులకుసమితిలొంగదు గనుక రక్తపాతానికి దిగవలదనికూడ ఆయనమొబుటుకుచెప్పారు. అయినా నిన్న లుముంబా యింటి నుండి ఉపసంహరించుకొన్న మొబుటు దళాలు తిరిగి నేడక్కడ ప్రత్యక్షమయినవి. అవసరమైతే యింకా దళాల్ని చేరవేయడానికి సమితి విమానాలు సిద్ధముగా ఉన్నవి. లియోపాల్డివిల్లిలో సమితి సైన్యం 3,500 వరకూ ఉంది. రాజధానిలో మొబుటు దళాలసంఖ్య 2,000 మాత్రమే. అందువలన సమితి మొబుటు చర్యల్ని అరికట్టగలదనే ఆశించబడుతున్నది. అయితే లుముంబాకు అనుకూలముగా ప్రజా విప్లవం వచ్చే సూచనలున్నందున కాంగో ప్రజలమధ్య రక్తపాతం జరుగుతుందేమోనని శ్రీ దయాల్ ఆందోళన చెందుతున్నారు.

తమ కార్యాలయాలనుండి వచ్చిన ఆఫ్రికన్లు మొబుటు అట్టిమేటంపట్ల ఉద్రిక్తులై వీధులలో నినాదాలు చేశారు.

సమితి సైనికులు అప్రమత్తులై ఉన్నారు. కాంగో సైన్యం పోకడలను, ప్రజాభిప్రాయాన్నీ కనిపెడుతున్నారు. మొబుటు తప్పుడుగు వేస్తేతగుచర్య గైకొనడానికిఏర్పాట్లు జరిగినవి.

కాంగోలో కనవుబు లుముంబా, మొబుటులలో ఒకరినొకరు బర్తరఫ్ చేసుకొన్నందున నిజమైన అధికారి ఎవరా అనే విషయమై భద్రతామండలి, జనరల్ అసెంబ్లీ, అంతర్జాతీయ న్యాయస్థానం పరిశీలించాలని శ్రీ దయాల్ భావిస్తున్నారు.

లుముంబాకు వ్యతిరేకంగా పార్లమెంటు ఓటుచేసేవరకూ ఆయనే చట్టబద్ధమయిన ప్రధానమంత్రిగాగుర్తించవలసి వస్తుంది. లుముంబాను అరెస్టు చేయాలనే వారెంట్‌పై ప్రెసిడెంట్ కసవుబు సంతకం చేశాడనిచెప్పగా కసవుబు పదవీచ్యుతుడయినట్లు మొబుటుయే పేర్కొన్నాడని శ్రీ దయాల్ అన్నారు.

ఆయన సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డుతో తరుచు ఫోను లో మాట్లాడుతూ యిక్కడి పరిస్థితిని వివరిస్తున్నారు.

లుముంబాను బలపరిచేవారు తెల్లవారే మొబుటు చర్యకు కారణమని నినాదాలు చేస్తూ ఐరోపావారిపై రాళ్ళురువ్వారు. ఒకడు గాయపడినాడు. కాంగోసైనికుడొకడు లియోపాల్డువిలి రేడియోస్టేషనుపైకాల్పులు జరిపాడు. కాని ఎవరూగాయపడలేదు

లక్నో నగరం జలమయం

గోమతీనది వరదలు

లక్నో, అక్టో 11

గత 16 గంటలలో గోమతీ నది నీటిమట్టం అరంగుళం మాత్రమే తగ్గి నేటి రాత్రి 379.35 అడుగులుంది.

లక్నోలో చాలభాగం జలమయమయింది. పశ్చిమ ప్రాంతంలోని ఆసిఫ్‌మసీద్, బారాఇమాం బారాలతో ప్రారంభించి నగరమంతా మునిగినట్లు ఐదంతస్థుల కింగ్‌జార్జి వైద్య కళాశాల భవనంపై నుండి కనిపిస్తున్నది. ఇండ్లపై చివరిభాగాలు, చెట్ల చిగుర్లు మాత్రం కనిపిస్తున్నవి.

నగరంలోని మూడోవంతు ప్రజలు వరదలవలన చాల నష్టపోయారు. వారు ఖాళీచేయడానికి కూడ గోమతి కెరటాలు అడ్డువస్తున్నవి. వివిధ ప్రాంతాలలో వందలాది యిండ్లు కూలిపోయినవి. సివిల్ లైన్స్ లోని కొన్ని భవనాలు 12 అడుగులలోతున నీటమునిగి బీటలు తీస్తున్నవి.

(తొలివార్త 2 వ పేజీలో)

సమితిలో టిబెట్ సమస్యపై చర్చ

సోవియట్ అభ్యంతరం త్రోసివేత

న్యూయార్క్, అక్టో 11

టిబెట్ ప్రజలను బలప్రయోగం ద్వారా కమ్యూనిస్టులుగా మార్చే పద్ధతిని గూర్చి నేటి మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం మళ్ళీ సమావేశమై చర్చ జరుపు నప్పుడు ప్రపంచంలోని శాంతికాముక ప్రజలు అత్యాసక్తితో ఆలకించగలరు.

ప్రపంచ పరిస్థితుల గురించిన విధానానికి సంబంధించి మలయా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ అహమద్ కామిల్ ప్రసంగించినప్పుడు వలస విధానాన్ని, టిబెట్ సమస్యను, దక్షిణాఫ్రికాలోని జాతి విద్వేష విధానాన్ని, కాంగో పరిస్థితిని, మలయా ఆర్థిక సమస్యల గురించి ప్రస్తావించారు.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డు కృషినికూడ ఆయన ప్రశంసించారు.

... ...

సోవియట్ అభ్యంతరాన్ని నిన్న రాత్రి సర్వసభ్యసమావేశం త్రోసిపుచ్చి టిబెట్‌లో చైనా కమ్యూనిస్టుల చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించుటకు నిశ్చయించినది. ఈ అంశాన్ని ఎజెండాలో చేర్చుటకు సిఫారసు చేసిన సాధ్యసంఘంలో టిబెట్ సమస్యను మలయా, థాయిలాండ్ ఫెడరేషన్ వారు ప్రతిపాదించారు.

ఈ అంశాన్ని బలపరుస్తూ 49 దేశాలు, వ్యతిరేకిస్తూ 13 దేశాలు ఓటుచేయగా 35 దేశాలు తటస్థంగా వుండిపోయినవి.

పీడనపట్ల తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమే ఇప్పుడీ విషయం చర్చకు రావడానికి కారణమని ఐర్‌లాండ్ విదేశాంగమంత్రి ఫ్రాంక్ ప్రతినిధులనుద్దేశిస్తూ అన్నాడు.

ప్రభుత్వ అధికారాన్ని తగ్గించాలని రాజాజీ

వర్గపోటీలకు అదే నివారణోపాయమని వివరణ

కొట్టాయం, అక్టో 11

ప్రభుత్వం మంచిదై ఉండాలంటే దాని అధికారాలు తగ్గించబడాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రభుత్వం ఎక్కువగా కలగజేసుకొంటుంటే, ఎక్కువ అధికారాన్ని కల్గిఉంటే ప్రభుత్వ పార్టీలోనే వివిధ వర్గాలమధ్య పోటీలు ప్రబలుతాయని రాజాజీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల్ని ఉదాహరించి "మీ పార్టీ చీలిపోకుండా ఉండాలంటే మీరు తీసుకున్న అధికారాన్ని తగ్గించుకోండి" అని కాంగ్రెసువారికి సలహా యిచ్చారు. అందువలన స్వతంత్ర పార్టీ ప్రభుత్వాధికారాన్ని కనిష్ఠస్థాయికి తగ్గించి వేస్తుందన్నారు. మిగిలినదంతా ప్రజలకే విడువబడాలన్నారు.

కార్పొరేటర్‌పై గుండాల దౌర్జన్యం

మజ్లిస్‌వారి ప్రోద్బలంపై?

హైద్రాబాద్, అక్టో 11

మజ్లిస్ నాయకుల ప్రోద్బలంపై మునిసిపల్ కార్పొరేటర్ ఫర్కుండ అలీఖాన్‌పై జరిగిన దౌర్జన్యానికి మీర్ ఆలంమండి మునిసిపల్ నియోజకవర్గ పౌరులు నిరసనతెలిపారు.

అక్టోబర్ 7వ తేదీన కొందరుగుండాలు ఆ నియోజకవర్గ కార్పొరేటర్ అయిన ఖాన్‌ను కొట్టారట. అసాంఘిక శక్తులపై తగుచర్య తీసుకోవాలని కోరుతూ హోంమంత్రి శ్రీమందుల నర్సింగరావుకు పిటిషన్ సమర్పించబడింది. ఖాన్ మజ్లిస్‌టికెట్‌పై కార్పొరేషన్‌కు ఎన్నికై మజ్లిస్ నాయకులతో భిన్నించి రాజీనామా యిచ్చారు.

(ఎ.ఎన్.ఎస్.)

సరసమైన భార్యల మార
కంటికగుపించని
డార్నింగ్
పైషన్స్
ఎలక్ట్రిక్ డ్రక్టినర్స్

దీపావళి స్టాకు వచ్చినది!

కొత్తరకముల సిల్కు మరియు చేనేత చీరలకు
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
సుల్తాన్ బజారు, హైద్రాబాద్.ఆ.ప్ర. ఫోన్: 4907
ESTD. 1914

శ్రీ సంజీవయ్య-నరోత్తమరెడ్డి గార్ల నాయకత్వమును బలపరచండి

యువజన కాంగ్రెస్ ఉద్ఘాటన

ఖమ్మం, అక్టో 11

ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశము ఏన్కూరు గ్రామములో ఈమధ్య ప్రదేశ్ డెలిగేటు, రాజశేఖరుగారింటిలో జరిగినది. సమావేశమునకు జిల్లా కార్యదర్శి బండి రామయ్యగారు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెసు (ఐ.ఎన్.టి.యు.సి) కార్యదర్శి చండా వెంకటసుబ్బయ్య గారు హాజరైనారు. కార్యవర్గసభ్యులందరూ హాజరైనారు.

సమావేశములో జిల్లా రాజకీయ పరిస్థితిపై, యితర రాష్ట్ర సమస్యలపై చర్చజరిగింది. "జిల్లాయువజన కాంగ్రెసు నేటిరాష్ట్రనాయకత్వాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ, నేటి జిల్లా నాయకత్వములోని లోపములు సరిదిద్దుకొనుటకు సలహానిస్తూ యువకులంతా కులతత్వముతో పనిచేస్తున్న యూనిటీ ఫ్రంటును ఎదుర్కొనాలి" అని ఏకగ్రీవంగా తీర్మానించారు.

బి. రామయ్యగారు మాట్లాడుతూ మధిర సమితి ఎన్నికలలో నేటి జిల్లా నాయకత్వం అవినీతి పనులకు పాటుపడినదని వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుటకు కూడా వెనుదీయలేదని తెలిపారు. వీరు సంస్థకు ద్రోహం చేస్తున్నారన్నారు. క్రమశిక్షణకు విరుద్ధమన్నారు. సంజీవయ్య, నరోత్తమరెడ్డి గార్ల నాయకత్వాన్ని బలపర్చాలని వారు తెలిపారు. నేటి జిల్లా నాయకులు, నేటి ప్రదేశ్ నాయకత్వాన్ని దుమ్మెత్తి పోయటం పనిగా పెట్టుకున్నారు. ఇది సంస్థక్రమశిక్షణకు ఎంతో దెబ్బనన్నారు. జిల్లాలో యూనిటీ ఫ్రంటు చేస్తున్న అరాజకాన్ని యువకులంతా ఎదుర్కొనాలన్నారు.

తరువాత వ్యవసాయ, కార్మిక నాయకులు చంద్రా సుబ్బయ్యగారు తమ దిక్కోపన్యాసంలో వెంగళరావు, నీలంరెడ్డిగార్ల నాయకత్వంలో అనేక లోపాలున్నవనీ, నేటి జిల్లాయువకులు వారి పెడదారిని, పెడచెవిని పెట్టాలని బుద్ధిచెప్పుటకు ప్రయత్నించాలని ఉద్బోధించారు.

రాజశేఖరుగారుమాట్లాడుతూయువ జనోద్యమము ముందుకు తీసుకొని వెళ్ళాలని. సంస్థలోని కుళ్ళును, కుల తత్వాన్ని, అంత మొందించటానికృషి చెయ్యాలని తెలిపారు. జిల్లా పరిషత్తు నాయకులు పాడికదృష్టితో వ్యవహరిస్తున్నారని. యిది సంస్థ శ్రేయస్సుకు మంచిదికాదన్నారు. గ్రామగ్రామాన, శాఖలుస్థాపించి, మంచి చెడును ప్రజలకు తెలుపాలన్నారు. కాజాలాంటి వాండ్లు ఎంతోమంది సంస్థకు ద్రోహం చేస్తున్నారన్నారు.

దగ్గుపాటి వీరభద్రయ్య. తోటి కూర వెంకటేశ్వర్లు, కాజామియా మున్నగువారు మాట్లాడారు. వీరభద్రయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

ఉత్తరప్రదేశ్‌లో వరదల తీవ్రత

గోమతి, గంగానదుల పొంగు: మొత్తం 13 గురి మృతి

లక్నో, అక్టో 11

గోమతీనది నీటి మట్టం గంటకు అంగుళం చొప్పున యింకా పెరుగుతున్నది. ఇండ్లకు, ఆస్తికి యింకా నష్టం కలగకుండా చేయడానికయి సైనికులు, సివిల్ అధికారులుగండ్లకు మరమ్మతులు చేస్తున్నారు.

కోర్టులు, కళాశాలలచుట్టూ నీరు చేరడంవలన నేడు వాటికి సెలవు యిచ్చారు.

జనరల్ పోస్టుఆఫీసు, సివిల్ సెక్రటేరియటు భవనంలోనికికూడ గోమతీనదినీరు ప్రవేశించినది.

అధికవర్షాలకు ఒక మైసపురి తాలూకాలోనే అయిదువేల ఇండ్లు కూలి పదిమంది చనిపోయారు.

వారణాసిలో గంగానది నీటిమట్టం గత అయిదురోజులుగా 18 అడుగులు పెరిగింది. చూమూరువద్ద ఒకబోటు గంగానదిలో మునిగిపోగా ముగ్గురు చనిపోయారు.

రు. 5/- లకు రేడియో

ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. తెనియెడలడబ్బువాపసు. నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar.

వార్షిక సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి ఉ 9-40 ఆర్ద్రా ఉ 10-38 రా వ 12-8 మొ: 1-56 వరకు (శాలివాహన శకము: 20-7-1882) 1960 అక్టోబరు 12 బుధవారము

"సారపుసిరిచేటు నరుఁడు
గోరకయే వచ్చునట్లు
కోరకయుండన్ శ్రీరాక
గలుగు దైవము కారుణ్యము గలిగెనేని గాధ వివేకా."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 12 బుధవారం

పాకిస్తాన్‌కు బక్షీ హెచ్చరిక

ఈ మధ్య రావల్‌కోటలోని ఒక సమావేశములో మాట్లాడుచు పాకిస్తాన్ అధ్యక్షులు మిస్టర్ అయూబ్ ఖాన్ భారతదేశముపట్ల మరొక మారు తమ విద్వేషమును వెలిగ్రక్కినారు. పాకిస్తాన్ విధానాలలో మార్పువచ్చినదని ఆశించిన వారికి, కయ్యానికి కాలుదువ్వు మిస్టర్ అయూబుఖాన్ ప్రసంగము కన్నులు దెరపించునదిగా నున్నది. మిస్టర్ అయూబుఖాన్ ఆర్భాటము పాకిస్తాన్ విధానాలలో యెటువంటి మార్పురాలేదని మరొక పర్యాయము స్పష్టీకరించుచున్నది. కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖ యొక్క స్థిరీకరణ యీ సమస్యకు పరిష్కార మార్గము కాదనియు, దీనిని పాకిస్తాన్ యెంత మాత్రము ఆమోదించ జాలదనియు మిస్టర్ అయూబ్ తమ ప్రసంగములో తెలిపియున్నారు. భారత ప్రభుత్వము పాకిస్తాన్ పట్ల జూపుచున్న ఔదార్యము బూడిదలో పోసిన పన్నీరువలె వ్యర్థమైనదని మిస్టరు అయూబ్ ఖాను ధోరణి స్పష్టముగా ఋజువు చేయుచున్నది.

కాశ్మీరులో దురాక్రమణనేరమును గాపించిన బాధ్యత పాకిస్తాన్ మీద గలదని మిస్టర్ అయూబ్‌ఖాన్ గమనించక పోవుట ఆశ్చర్యకరముగా నున్నది. కాశ్మీరుసమస్యయొక్క సత్యస్వరూపమును వివరించుచు కాశ్మీరు రాష్ట్ర ప్రధాని బక్షీ గులాం మహమ్మదు యీ సందర్భమున పాకిస్తాన్ అధ్యక్షునికి సరియైన సమాధానము చెప్పియున్నారు. కాశ్మీరు జాతీయ మహాసభ వార్షికోత్సవ సభలో మాట్లాడుచు, 1947 సంవత్సరమున అక్రమముగా ఆక్రమించుకొనిన కాశ్మీరు ప్రాంతము నుండి తక్షణమే వైదొలగవలెనని పాకిస్తాన్‌ను బక్షీ గులాం మహమ్మద్ హెచ్చరించియున్నారు. కాశ్మీరు ప్రజలచేత యెన్నుకొనబడిన శాసనసభకు బాధ్యత వహించు కాశ్మీరు ప్రధాని బక్షీ గులాం మహ్మదు తన ప్రసంగములో తెలిపిన అభిప్రాయాలు పాకిస్తాన్‌అధినేతలకు బుద్ధిచెప్పునవిగా నున్నవి.

వైస మేము ఉద్ఘాటించినట్లుగా కాశ్మీరులో దురాక్రమణ గావించినది పాకిస్తాన్. అందు చేత యీదురాక్రమణను ఉపసంహరించ వలసిన బాధ్యత పాకిస్తాన్‌మీద కలదు. ఇందుకు బదులుగా మగనినికొట్టి తానే ఆక్రందించు గయ్యాళి భార్యవలె పాకిస్తాన్ అధినేతలు యేవో ఆర్భాటాలు గావించినందువలన యెటువంటి ప్రయోజనము కలుగజాలదు. ఈ ఆర్భాటాలకు భారతదేశము యెంతమాత్రము బెదరజాలదు. పాకిస్తాన్ దురాక్రమణ గావించిన సంఘటనను ఐక్యరాజ్యసమితి పరిశీలకులు గుర్తించినారు. ఈ సత్యము ఐక్యరాజ్య సమితి రికార్డులలో వ్రాతమూలకముగా వివరించబడినది. కావున కాశ్మీరు సమస్యకు ఒక చేపరిష్కారమార్గము. పాకిస్తాన్ తన దురాక్రమణను ఉపసంహరించుటయే ఆ పరిష్కారమార్గము. ఇందుకు విరుద్ధముగా పాకిస్తాన్ యెన్ని యెత్తులు వేసినప్పటికిని, అవి సాగజాలవని పాకిస్తాన్ నాయకులు గమనించవలసియుండును. కాశ్మీరు ప్రాదేశిక సమైక్యతకు భంగము కలిగించు విచ్ఛిన్నకర శక్తుల చర్యలను అరికట్టగలమనియు, కాశ్మీరు ఇండియాలో చేరియుండగలదనియు, కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహమ్మదు మిక్కిలి సమంజసముగా ఉద్ఘాటించియున్నారు.

న్యూయార్కులో ప్రతికావిలేఖరులు పాకిస్తాన్ అధ్యక్షుని ప్రసంగముపై అభిప్రాయము అడుగగా భారతప్రధాని కాశ్మీరు సమస్య మంత్రపేటిక వంటిదనియు, దీనిని తెరచినచో అనేక ఘోర పరిణామాలు సంభవించ వచ్చుననియు స్పష్టీకరించినారు. ప్రస్తుత పరిస్థితిని యెంతమాత్రము మార్చుటకు ప్రయత్నించి నప్పటికిని, అందువలన అనేక అవాంఛనీయ ఫలితాలు కలుగగల ప్రమాదమును పాకిస్తాన్ గుర్తించవలసియుండును. శ్రీ నెహ్రూ ప్రతికావిలేఖరులతో మాట్లాడుచు "... కాలువనీటి సమస్యను, కాశ్మీరు సమస్యను ఒకే విధముగా చూచుటకు వీలులేదు. మా అభిప్రాయముప్రకారము కాశ్మీరులో పాకిస్తాన్ దురాక్రమణ గావించి అక్కడనే తిష్ఠవేసికొని కూర్చొనియున్నది. కాశ్మీరులో యుద్ధ విరమణ జరిగిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడినవి. ఈ కాలములో రెండు సాధారణ యెన్నికలు జరిగినవి. ప్రజలచేత యెన్నుకోబడిన రాజ్యాంగ పరిషత్తు ఇండియాలో కాశ్మీరు ప్రవేశమును ధ్రువీకరించుచు తీర్మానించినది. ఈ సంగతుల నన్నింటిని పాకిస్తాన్ గుర్తించక, చీటికి మాటికి యీసమస్యను గూర్చి ప్రస్తావించుచు, యేవో అధిక ప్రసంగాలను, ఆర్భాటాలను గావించుటవలన కలుగగల ప్రయోజనము శూన్యము. ఇప్పటికైనను వాస్తవ పరిస్థితిని గమనించి పాకిస్తాన్ తన విధానమును మార్చుకొనవలసియుండును.

ఇత్తడి పారిశ్రామిక సహకార సంఘము

కొంగర, అక్టో 11

ఈ మధ్య జరిగిన కొంగర ఇత్తడి పారిశ్రామిక సహకార సంఘ ప్రథమ వార్షిక మహాసభను కొమారస్వామి గారి అధ్యక్షతలో గా. శ్రీ. వై. యస్. రావు, యం. యల్. సి. గారు ప్రారంభించిరి.

శ్రీ యస్. ఆర్. వెంకటేశము శ్రీ సాంభమూర్తి యీ సభలో ప్రసంగించిరి. కార్యదర్శి కె. బ్రహ్మయ్యాచారి 1959-60 సం॥ నివేదికను సమర్పించిరి.

1960-61 సం॥నకు యీ క్రింది కార్యవర్గము ఎన్నికైనారు. అధ్యక్షులు కె. కుమారస్వామి ఉపాధ్యక్షులు టి. రత్నమాచారి, కార్యదర్శి కె. బ్రహ్మయ్యాచారి, కోశాధ్యక్షులు కె. రామలింగాచారి,

స్వదేశానికి భారత ప్రధాని తిరిగిరాక

స్వల్ప విశ్రాంతి తర్వాత బొంబాయి నుండి ఢిల్లీ ప్రయాణం

బొంబాయి, అక్టోబర్ 11

నేటిఉదయము 9 గంటలకు ప్రధాని నెహ్రూ ఐ. ఎ. ఎఫ్. ప్రత్యేక విమానములో ఇక్కడి నుండి ఢిల్లీకి వెళ్లారు.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ శ్రీప్రకాశ మహారాష్ట్ర మంత్రిమండలి సభ్యులు బొంబాయి మేయర్ వి.ఎన్. దేశాయి షరీఫ్ ఫజల్ భాయి శ్రీ నెహ్రూకు వీడ్కోలుచెప్పారు. పత్రికాప్రతినిధులు ఏమైనా చెప్పుకొనారేమోనని ఎదురు చూడగా ఏమీ చెప్పలేదు.

న్యూయార్క్‌లో సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలోపాల్గొనిప్రధాని నెహ్రూ నేటి ఉదయం 5-55 నిముషాలకు ఇక్కడికి చేరారు వీరికి మహారాష్ట్ర గవర్నర్ శ్రీప్రకాశ బొంబాయి మేయర్ వి.ఎన్. దేశాయి స్వాగతం చెప్పారు బొంబాయిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇందులాల్ యాజ్ఞిక్ జె.ఆర్.డి. తాతా గూడా నెహ్రూకు స్వాగతంచెప్పారు. విమానాశ్రయంనుండి నెహ్రూ రాజభవన్‌కువెళ్ళి విశ్రాంతి తీసుకున్నారు. కైరోనుండి వీరి విమానము నేరుగా బొంబాయికివచ్చింది ఈసుదీర్ఘప్రయాణంలో నెహ్రూ కొద్దిగా అలసినట్లు కాన్పించారు. పశ్చిమజర్మనీ రాజధాని బాన్‌కువెళ్ళి గంటసేపు అడినాయరుతో మాట్లాడివచ్చారు.

ఢిల్లీకి శ్రీనెహ్రూ చేరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 11

భారత ప్రధాని శ్రీజవహర్‌లాల్ నెహ్రూ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభకు హాజరై లండన్, బాన్, కైరోలమీదుగా యీఉదయము న్యూఢిల్లీ చేరుకున్నారు.

ఆయన కొద్దిగా అలసిఉన్నట్లు కనిపించారు.

విమానాశ్రయంలో శ్రీనెహ్రూకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, హోం మంత్రి పండిత పంత్, తదితరమంత్రులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీచ్యవన్, దౌత్య వర్గాలప్రముఖులు అధికారులు, ఎం.పి.లు ఘనస్వాగతమిచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసంజీవ రెడ్డికూడా స్వాగతమివ్వడానికి విమానాశ్రయానికి వచ్చారు. రాష్ట్రపతి తరపున కార్యదర్శి, డిప్యూటీ సైనిక కార్యదర్శి హాజరయ్యారు.

తాను అలసిఉన్నానని పేర్కొంటూ ప్రధాని శ్రీ నెహ్రూ విలేఖరులతో ఏమీ మాట్లాడలేదు. సమితిలో ఆఫ్రికా రాజ్యాలు ప్రధాన ప్రాముఖ్యాన్ని సాధించాయని మాత్రం శ్రీ నెహ్రూ అన్నారు.

అదే విమానములో భారతార్థిక మంత్రి శ్రీమురార్జీదేశాయి కూడా న్యూఢిల్లీ చేరారు.

భారతీయ సరుకుల ఎగుమతి

అభివృద్ధి కృషి సమీక్ష

బొంబాయి, అక్టోబరు 11

భారతదేశానికి చెందిన వివిధరకాల సరుకుల ఎగుమతి విషయంలో సాధించినఅభివృద్ధికేంద్రవాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీసతీష్ చంద్ర అధ్యక్షత క్రింద ఇక్కడ జరిగిన సమావేశంలో సమీక్షించారు.

ఎగుమతుల పెంపుదల మండళ్ళు, సరుకుల పరిశీలన సంస్థలు, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖల మధ్య సన్నిహిత సంబంధాలుండాలనీ, ఎగుమతుల పెంపుదలకు సంబంధించిన సమస్యలను అప్పుడుసులభంగాపరిష్కరించవచ్చుననీ శ్రీ సతీష్ చంద్ర చెప్పారు.

కేంద్రవాణిజ్య పరిశ్రమలమంత్రిత్వ శాఖకుచెందిన అదనపు కార్యదర్శి శ్రీడి.యస్. జోషి, ఎగుమతుల పెంపుదలశాఖ గౌరవసలహాదారు తేయాకు బోర్డు, కాఫీబోర్డు, చేనేతబోర్డులప్రతినిధులూ, జీడిగింజలు, మిరియాలు, ఇంజనిరింగు పరికరాలు, నూలు వస్త్రాలు, పట్టు, రెయాన్‌వస్త్రాలు, ప్లాస్టిక్స్, లినోలియం, క్రీడా పరికరాల ఎగుమతుల పెంపుదల మండళ్ళ కార్యదర్శులూ యీసమావేశానికి హాజరైనారు.

ఎగుమతి సరుకుల పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు, భారీ యంత్రాల ఉత్పత్తి సరఫరాలకు సంబంధించిన సమస్యలూ, వివిధ ఎగుమతుల అభివృద్ధి పథకాలవల్లకలిగే సౌకర్యాల వినియోగాలను గురించి సమావేశంలో చర్చజరిగింది.

సాలిసిల్ అనిలైడ్ ఉత్పత్తి

శ్రీరాం సంస్థలోరూపొందించిన కొత్త ప్రక్రియ

న్యూఢిల్లీ, అక్టోబరు 11

సాలిసిల్ అనిలైడ్‌ను ఉత్పత్తిచేయడానికి ఢిల్లీలోని శ్రీరాం పారిశ్రామిక పరిశోధనా సంస్థలో ఒక కొత్త ప్రక్రియ రూపొందించారు ఈసాలిసిల్ అనిలైడ్ బూజు తెగుళ్లను సంహరించడానికి ఉపయోగించే అతి శక్తివంతమైన రసాయన పదార్థం.

వస్త్రాలకు మెరుగు, బిగివి తెప్పించడానికి ఉపయోగించే రసాయన పదార్థాలతోకలిపి దీనిని వాడుకచేస్తారు. తోళ్ళు, ప్లాస్టిక్‌లు, కాగితం, గుజ్జులు మొదలైనవాటికి బూజు తెగుళ్ళు సోకకుండా కాపాడడానికి కూడా దీనిని ఉపయోగిస్తారు. కొయ్య మొదలైనవి పుచ్చిపోకుండా చేయడానికి కూడా యీసాలిసిల్ అనిలైడ్ ఉపయోగపడుతుందని కూడా శ్రీరాం పారిశ్రామిక పరిశోధనా సంస్థలోకనిపెట్టారు. బూజుతెగుళ్ళను సంహరించడానికి మామూలుగా ఉపయోగించే జింక్ క్లోరైడ్‌కంటే ఇది దాదాపు 30 లేక 40 రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

సాలిసిల్ అనిలైడ్ దేశంలో ఇంతవరకూ ఉత్పత్తికావడంలేదు. చిన్న ఎత్తున ప్రయోగాత్మకంగా దానిని ఉత్పత్తిచేయడానికి పైసంస్థలో ఒక ప్రక్రియను కనిపెట్టారు.

ఏడాదికి 200 టన్నుల సాలిసిల్ అనిలైడ్‌ను ఉత్పత్తిచేయగల కర్మాగారాన్ని నిర్మించడానికి రు.8.3లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ఈకర్మాగారాన్ని తేలికగా, స్థానికంగా లభ్యం అయ్యే సాధన సామగ్రులతోఏర్పాటు చేసుకోవచ్చును. సాలిసిల్ అనిలైడ్ ఉత్పత్తికి కావలసిన ముడి సరుకులలో అనిలీన్‌తప్ప తక్కినవన్నీ స్వదేశంలో లభ్యం అవుతాయి.

వ్యాపారరీత్యా సాలిసిల్ అనిలైడును ఉత్పత్తిచేయదలచినవారు యీ క్రింది చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవచ్చును: సెక్రటరీ నేషనల్ రిసెర్చి డెవలప్ మెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మండీహౌస్, లిటన్ రోడ్డు న్యూఢిల్లీ.

అమెరికాకు సోవియట్ వ్యాయామక్రీడాకారుల ప్రయాణం

మాస్కో, అక్టోబర్ 11

అమెరికన్ క్రీడాకారులను స్నేహపూర్వకంగా కలుసుకునేందుకు సోవియట్ వ్యాయామ క్రీడాకారులు తొలిసారిగా అక్టోబరు 25 న బయలుదేరి అమెరికా వెళ్ళుతున్నారు. ఈ ఈసోవియటు జట్టులో 8 గురుస్త్రీలు, 8 గురు పురుషులు వుంటారు. 17 వ ఒలింపిక్స్‌లో చాంపియన్సు అయిన లరిస్సాలటినినా, బోరిస్ షఖ్‌లిన్-విరిద్దరూ యీజట్టుకు నాయకత్వం వహిస్తారు. అమెరికాకు వెళ్ళేముందు వీరు మాస్కోలో 10 రోజులు శిక్షణపొందుతారు. అమెరికన్ సోవియటు క్రీడాకారులు యిప్పటికి 8 క్రీడలలో-అంటే బాస్కెట్ బాల్, టెబిల్ టెన్నిస్, ఫీల్డు అండ్ ట్రాక్, కుస్తీ వెయిట్ లిఫ్టింగ్-ఎస్ వాకీ-సంబంధాలు నెరపుకుంటున్నారు: వ్యాయామం 7వ క్రీడ.

ఖాదీ కార్యకర్తల సమావేశము

కడప, అక్టోబర్ 11

కడపలో ఖాదీ స్పెషల్ ఆఫీసరు వారి కార్యాలయంలో స్థానిక ఖాదీ కార్యకర్తల సమావేశం శ్రీపి.వి.ఆర్ కూర్మాచార్యులు గారి అధ్యక్షతన జరిగింది. శ్రీ జె. జీవన్నగారి ప్రార్థన సభ ప్రారంభమైనది. శ్రీడి. శానయ్యగారు సమావేశాన్ని ప్రారంభించారు. పైసమావేశంలో ఈ క్రింది విషయాలు ఏకగ్రీవంగా తీర్మానించ బడ్డాయి.

1. అక్టోబరు నెలాఖరు వరకు "సర్వోదయ మాసము" జరుపవలెను.
2. ప్రతి ఖాదీ కార్యకర్తతనగృహములో సర్వోదయ పాత్ర నెలకొల్పవలెను. తన నెలసరి ఆదాయంలో ఒక శాతము "సంపత్తి దానము"గా ఇవ్వవలయును.
3. అక్టోబరు 2 వ తేదీన సూత్రాంజలి ప్రతి కార్యకర్త సమర్పించవలయును.
4. ప్రతి కార్యకర్త తన పరివారములో సర్వోదయ భావాలను అమలులో పెట్టుటకు ప్రయత్నించ వలయును.

తదుపరి అధ్యక్షుని తుదిపలుకులతో సమావేశము ముగిసినది.

అనుంపల్లి గ్రామంలో గ్రామ కార్యకర్తల శిక్షణ శిబిరం

కడప, అక్టోబర్ 11

రాజంపేట తాలూకా అనుంపల్లె గ్రామములో ఇటీవల గ్రామకార్యకర్తల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడింది. శిబిరానికి తిమ్మాయ పాలెం, కంప సముద్రము చిట్వేలి గ్రామదాన గ్రామాలనుండి; చెర్లోపల్లె, ఈజుగుంట, మార్గిరిపల్లె, భాకరాపురం గ్రామాలనుండి అభ్యర్థులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరములో చిట్వేలి బ్లాకు ఎ. ఇ. ఓ. గారైన శ్రీ నరసింహయ్యగారు వ్యవసాయ పరికరములు, సేంద్రియ ఎరువులు, విత్తనములను నిల్వచేయురీతి మొదలైన విషయముల మీద తరగతులు నడిపారు. చిట్వేలి కేంద్రము గ్రామసహాయక్ శ్రీ కె. రాధాకృష్ణరాజుగారు గ్రామదానం, సర్వోదయ తత్వము, సర్వోదయ పాత్రలు, ఖాదీ ప్రాముఖ్యత గురించి తరగతులు నిర్వహించారు. శ్రీ ఎల్. వి. రోశయ్యగారు (వి. ఎల్. డబ్ల్యు) గ్రామ కార్యకర్తల శిక్షణ ఆవశ్యకతను గూర్చి గ్రామములో పాఠశాల, పంచాయతీ సహకార సంఘము వీటి స్థానాలను గురించి తరగతులు నడిపారు.

ఈ శిక్షణ శిబిరానికి ప్రభుత్వము వారు రు. 40/-లు మంజూరు చేశారు. దానితో కార్యకర్తలకు సామూహిక భోజనవసతులు కల్పించబడ్డాయి.

ఆఖరురోజున శిక్షణ శిబిరమునందు ఉన్నత పాఠశాల విద్యార్థులచేత పాటల పోటీలు, విచిత్ర వేషములు నిర్వహింపబడ్డాయి. అంత్యమున పాఠశాల పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఖాదీ ఉత్పత్తి కేంద్రంలో సర్వోదయపాత్ర ప్రతిష్ఠాపన

కడప, అక్టోబరు 11

బద్వేలు తాలూకా పోరుమామిళ్ల గ్రామములో ఖాదీఉత్పత్తి కేంద్రంలో సర్వోదయపాత్ర ప్రతిష్ఠాపన జరిగింది. సమావేశానికి ఖాదీ కమీషను స్పెషలు ఆఫీసరు శ్రీ కె. వెంకట్రాముడు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, బ్లాకు సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల బ్లాకు డెవలప్ మెంట్ ఆఫీసరుగారు "సర్వోదయ పాత్ర"ని ఖాదీ కార్యాలయములో ప్రతిష్ఠాపిస్తూ సర్వోదయపాత్రలు ఇంటింట నెలకొల్పి సరిగా నిర్వహించాలని, ప్రతివారును ఖాదీవస్త్రధారులు కావాలని, ప్రతి ఇంటా ఖాదీ కార్యకర్తలు రాట్నం ఆడేటట్లు కృషి చేయాలని కోరారు.

తదనంతరం శ్రీ కె. వెంకట్రాముడు, ఇతర కార్యకర్తలు మాట్లాడారు.

అనంతరం ఉత్పత్తి కేంద్ర మేనేజరు శ్రీ రంగనాయకులుగారి వందన సమర్పణలతో సమావేశము ముగిసింది.

లక్నోకు హెలికాప్టర్లు, విమానాల సప్లయి

వరద పీడితులకు సహాయపడేందుకై

న్యూఢిల్లీ, అక్టో 11

లక్నోలో వరదనీటి ప్రమాదాలనుండి ప్రజల్ని కాపాడడానికి కృషిచేస్తున్న సైన్యానికి సహాయపడే నిమిత్తం హెలికాప్టర్లు, రవాణా విమానాలు హుటాహుటి పంపబడ్డాయి.

కేవలం కొన్ని నిముషాల క్రిందట అభ్యర్థన లభించగానే యీ విమానాల్ని యీ ఉదయమే పంపారు. అవి లక్నో సమీపానగల ఆమానుసీ విమానాశ్రయానికి చేరాయి.

గోమతీనది వరదల ఉధృతంవల్ల లక్నో నగరం చాలవరకు మునిగిపోయింది. సచివాలయంలోకి, మంత్రుల నివాసాల్లోకి, రాజభవన్‌లోకి, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిల్లోకూడా నీరు ప్రవేశించింది.

శ్రీ జైన్ అస్సాం పర్యటన వాయిదా

షిల్లాంగ్, అక్టో 11

అస్సాంలో ప్రస్తుతం సమావేశమౌతున్న శాసనసభ వాయిదా అనంతర తేదీకి తన అస్సాం పర్యటనతేదీని మార్చవలసిందిగా మాజీ కేంద్రాహార మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ కోరినట్లు అస్సాం పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సిద్ధనాథ్ శర్మ నేడిక్కడ తెలిపారు.

ఇటీవలి అస్సాం కల్లోలాల్లో కాంగ్రెసువారి పాత్రనుగురించి విచారించేందుకు కాంగ్రెసు అధ్యక్షునిచే నియుక్తుడైన శ్రీ జైన్ అక్టోబరు 12న యిక్కడికి రావలసి ఉంది.

అస్సాం అసెంబ్లీ అక్టోబరు 22న వాయిదా పడుతుంది.

పోర్చుగీస్ ఆఫ్రికాలో రాక్షస చర్యలు

లండన్, అక్టోబర్ 11

పోర్చుగీస్ ఆఫ్రికాలోని బెంగో ఐకోలో గ్రామాలకు పోర్చుగీస్ సైనికులు నిప్పంటించి ఆగ్రామాలలో ఒక్కరూ మిగలకుండా చంపి వేశారు. ఈఘోర హత్యాకాండ గత జూన్ మాసములో జరిగింది. పోర్చుగీస్ సైనికులు తగులబడుతున్న గ్రామాలనుండి బయటికి వచ్చిన ప్రతి ఒక్కరిని చంపి వేశారట. కాండా పట్టణానికి 80 మైళ్ళ దూరములో గల శాలెలె గ్రామముపైకి పోర్చుగీస్ సైనికులు వెళ్ళి శాంతియుతముగా జరిగే ఊరేగింపుకు ఎట్టి హెచ్చరిక చేయకుండానే కాల్పుల జరిపి ముప్పది మందిని చంపారట; 200మందిని గాయపరచారట. వందలాది ప్రజలను జైళ్ళలోను వెట్టిచాకిరి శిబిరాలలోను పోర్చుగీస్ పాలకులు ఉంచి నానా హింసలపాలు చేస్తున్నారట.

పాలు-పెరుగు సరఫరా దారుల ఇబ్బందులు

హైద్రాబాద్, అక్టోబర్ 11

ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ పాలు పెరుగు సరఫరా వర్తకుల సంఘ ప్రసిడెంటు అట్లూరు నాగయ్యగారు సహాయ కార్యదర్శి, సాకా వెంకటరావుగారు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అడ్వకేటు శ్రీ ఎస్. వి. కొండవిగారును గౌరవనీయులైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారిని కలుసుకొని ఒకసుదీర్ఘ శాస్త్రయుక్తమైన మెమొరాండము సమర్పించినారు. గతములో అనగా 31-8-60 తేదీన కూడా విజయవాడ పట్టణ కాంగ్రెస్ ప్రసిడెంటుగారైన శ్రీసర్దార్ మరుపిల్లచిట్టి, ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన ఒక మెమొరాండము శ్రీ ముఖ్యమంత్రిగారికి ప్రథమముగా సమర్పించబడినది. వాటిపై పరిశీలనచేసి తగుచర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి గారు చెప్పినారు. మెమొరాండములో ప్రధానముగా చట్టానికి, శాస్త్రానికి, ఆచరణకు సంబంధించిన వివరాలు తెలుపబడినవి.

అఖిల భారత అష్టమ చేనేత వారోత్సవాలు

1961 ఫిబ్రవరి 5నుంచి 12వరకూ

న్యూఢిల్లీ, అక్టో 11

అఖిలభారత చేనేత అష్టమ వారోత్సవాలు 1961 ఫిబ్రవరి 5 నుంచి 12వ తేదీవరకూ దేశవ్యాప్తంగా జరుగుతాయి. చేనేతరంగంలో సాధించిన వివిధరకాల అభివృద్ధిని ప్రజల దృష్టికి తేవడమే యీవారోత్సవాల లక్ష్యం. ఆవారోత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున సన్నాహాలు చేస్తున్నాయి. ఆనందరంగంలో చేనేత పారిశ్రామికుల ఊరేగింపులు, చేనేత వస్త్రాల ప్రదర్శనలు, మేలురకం పరికరాల ప్రదర్శనలు, సభలు, సాంస్కృతిక సమావేశాలు, చేనేత పోటీలు, అలంకారవస్త్రాలు ప్రదర్శనాలు, సినిమాలలో స్లైయిడ్లు, ఫిల్ము ప్రదర్శనలు, రేడియో ప్రసంగాలు ఏర్పాటు చేయబడతాయి.

ఆవారంలో చేనేత వస్త్రాల అమ్మకం కూడా ప్రోత్సహించబడుతుంది. 1961 ఫిబ్రవరి 6వ తేదీన "పట్టు వస్త్ర దినోత్సవం" జరుపబడుతుంది.

ఉత్తర కటాంగాలో బాలుబాతెగ విజృంభణ

కటాంగా ప్రభుత్వ వర్గాలతో ఘర్షణ

ఎలిజబత్‌విల్లి, అక్టో 11

ఉత్తర కటాంగాలోషాంబే ప్రభుత్వ వర్గాలకు లుముంబా అనుకూలురగు బాలుబా తెగవారికి క్రితం నాల్గు రోజులనుండి జరిగిన ఘర్షణలలో దాదాపు 380 మంది చనిపోయారు.

గడచిన 72 గంటలలోగా నూర్గురు బాలుబా తెగలవారు నిహతులైనారని అనధికారిక వర్గాలు సూచిస్తున్నాయి. బాలుబా తెగలవారు మిట్వాబా పట్టణంపై దాడిచేశారట. కాబాలో పట్టణంగూడా కల్లోల స్థితికి గురైనది. ఇక్కడా బాలుబా తెగలవారు సాయుధులై ఉన్నారు.

ఆసియా దేశాల కంటివైద్యులసమావేశం

మనిలా, అక్టో 11

ఇండియా, పాకిస్తాన్‌లతో సహా 12

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కిలోసై)

గురువారం, అక్టోబర్ 13

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్యూన్స్, 8-35హిందూస్థానీ సంగీత పరిచయము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-30 విజయవాడనుండి రిలే, 1-50 తె-వా, 2-00 యుగళగాన్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే) 4-15ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15కథానిక (ఉర్దూ), 7-30 జ్ఞాపకంవస్తే ఇప్పటికీ కడుపు చెక్కలౌతుంది: నేను టూరింగు సినిమాకి వెళ్ళడం ప్రసంగం వి. వి. రామచంద్రమూర్తి, 7-40 విరామ సంగీతము, 7-45 రాగం, తానం,పల్లవి, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము, 8-45 ఎమ్. జె. రావు: సరస్వతీవీణ, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మానిక్ వర్మ: ఖయాల్, 10-00 ఎమ్. జె. రావు: వీణ. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 1-00 జె. ఆంజనేయులు: వీణ, 1-30 హైద్రాబాద్ ఎవలె, 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 జె. ఆంజనేయులు: వీణ; 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30హైద్రాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలిత సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

* విజయవాడ *

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 షేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1-00 షేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 1-30ఆంగ్లంలో, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 వయోలిన్: నిలయ విద్వాంసుడు, 3-45మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30జాతీయ నాటక కార్యక్రమము, 10-30వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

కాన్పూర్ జిల్లాలో వరదలవల్ల నష్టం

వేలఇండ్లుధ్వంసం,

పంట భూములు జలమయం

కాన్పూర్, అక్టోర్ 11

గంగా పొండు, సెంగుర్, సోన్, ఇసాన్ నదుల వరదలవల్ల కాన్పూర్ జిల్లాలోని 348గ్రామాలకు అధికనష్టం కలిగింది. వరద నీటివల్ల చేలలోగల పంటలు పరిచేలు పూర్తిగా చెడిపోయినవి. ఆలుగడ్డ పంటగూడా దెబ్బతిన్నది. ఇంకా 2 లక్షల 35 వేల ఎకరాల పంట భూమి జలమయమై ఉన్నది. 1634 ఇండ్లు పూర్తిగా కూలిపోయినవి. 7669 ఇండ్లు, కొంతభాగం చెడి పొయినవి.

మోటార్ లాంచి ప్రమాదంలో 13 మంది మృతి

డక్కా, అక్టోబర్ 11

ఫరీద్‌పూర్ జిల్లాలో గోలాండా ఘాట్ వద్ద 40 మంది ప్రయాణీకులు గల మోటారు లాంచి మునిగి పోయినది. 27 మంది ఒడ్డుకు చేరుకోగలిగారు కాని మిగతా వారిజాడ తెలియడములేదు. వారు చనిపోయారని భావించబడుచున్నది.

కాంగో ప్రతినిధులకు జనరల్ అసెంబ్లీలో స్థానం

కల్పించాలని గినియా అధ్యక్షు నిచే తీర్మాన ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, అక్టో 11

కాంగో కేంద్రప్రభుత్వ ప్రతినిధుల్ని వెంటనే జనరల్ అసెంబ్లీకి ఆహ్వానించాలని గినియా అధ్యక్షుడు సేకౌటురే నిన్న జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు కాంగో సమితిలో సెప్టెంబర్ లోచేర్చుకోబడిన దానిస్థానం ఖాళీగాఉందని ఆయన న్నారు.

బాపూజీకి భక్త్యంజలి

హైదరాబాద్, అక్టో 11

ఈనెల 6,7,8 తేదీలలో గాంధీస్టడీ సర్కిల్ లఆధ్వర్యంలోరాజాబహద్దుర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాలలోగాంధీ జయంతి జరుపబడినది.

దక్షిణ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ బాలచంద్ర ఆప్టే మొదటి రోజున తన ప్రసంగంలో గాంధీజీ నిర్దేశించిన విధంగా నడచుకోవాలంటూ పవిత్రతకు సౌమ్యతకు రక్షకులైన స్త్రీలకు ఉచితవిద్య నొసగబడాలన్నారు.

రెండవ రోజున జరిగిన గోష్ఠికి సోష్యాలజీ లెక్చరర్ శ్రీమతి ఇందుమతి అధ్యక్షత వహించారు. మూడవ రోజున తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో వ్యాసరచన పోటీ జరుపబడినది.

... ...

హైద్రాబాద్, అక్టో 11

నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్ లో క్లాత్ సమితి అధ్యక్షుడు శ్రీ జి. అనంతరెడ్డి అధ్యక్షతన గాంధీజయంతి జరుపబడినది.

ఈ సందర్భంలోజాతీయపారిశుద్ధ్య వారం జరుపబడినప్పుడు గ్రామంలోని వీధులు ప్రత్యేకించి హరిజన వాడలు పరిశుభ్రం చేయబడినవి. ఆ రోజున హరిజన బాలురకు స్నానాలు చేయించి పాలు సరఫరా చేశారు. సాయంత్రం బహిరంగసభ జరుపబడినది.

కృపలానీ స్వతంత్ర పార్టీలో చేరుతారా?

అలహాబాద్, అక్టో 11

ప్రజా సోషలిస్టు పార్టీనుండి రాజీనామా చేసిన అనంతరం ఆచార్యకృపలానీ బహుశా స్వతంత్ర పార్టీలోచేరి పనిచేయవచ్చునని యు. పి. రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. డి. పవివాల్ నిన్న అన్నాడు.

గోసవీడు రోడ్డు దుస్థితి

విజయవాడ, అక్టోబర్ 11

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఊటుకూరు నరసింహావుగారిట్లు వ్రాయుచున్నారు:

తిరువూరు తాలూకాలో గంపలగూడెంనుంచి గోసవీడు వరకు 5 మైళ్ళు లోగడ తిరువూరు తాలూకా బ్లాకు డెవలప్‌మెంటువారు, జిల్లా బోర్డువారిచే ఒక మట్టిరోడ్డును పోయబడి ఇప్పటికి 8 సం॥ల నుంచి జిల్లా బోర్డువారి స్వాధీనములో యున్నది.

గోసవీడు మధిరతాలూకా యర్రుపాలెం ఫిర్కాలోని 15 గ్రామములకు తిరువూరు తాలూకాలోని గంపలగూడెం ఫిర్కాలోని 8 గ్రామములకు కూడలి గ్రామమైయున్నది.

తరతరాలనుంచి ముఖ్యముగా వర్షాకాలములో రహదారి సౌకర్యము లేక బాహ్య ప్రపంచముతో సంవత్సరములో 6 మాసములు రాకపోకలు సాగని ఈ గోసవీడునుంచి గంపలగూడెం వరకు మట్టిరోడ్డు పడుటవల్ల ఈ ప్రాంతపు ప్రజలంతా ఆ ప్రాంతానికి నిజంగా స్వరాజ్యం వచ్చినంత సంతోషపడ్డారు. "చుప్పనాతికి రావంచాబ్రహ్మ" జాగీరుగా ఇచ్చిన ప్రాంతమని కట్టు కథలలోగల అన్ని విధాల వెనుకబడ్డ ఈ ప్రాంతం ఇక అభివృద్ధి పొందుతుందని ఎంతో ఆనందించారు.

కాని ఇప్పటికి 8సం॥లు కావచ్చినా పై మట్టిరోడ్డు కంకర చేయనందున వాగులకు వంతెనలుగాని, కాజ్‌వేలుగాని కట్టనందువల్ల రోడ్డు అంతా చాలా భాగము చెడిపోయి అక్కడక్కడా వాగుల వద్ద బుడుగులు తేలి "కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడిపోయినట్లు"గా తయారైంది. ఈ విషయం ఎన్నో పర్యాయములు అధికారవర్గపు దృష్టికి తేబడినా ఫలితం ఇప్పటివరకూ నాస్తిగానే వుంది.

గోసవీడు గ్రామంలో (సీవారు గ్రామం రామన్నపాలెం) ఈ సంవత్సరం హైస్కూలు స్థాపించబడినది. సుమారు 300 మంది విద్యార్థి, విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారు. వీరిలో 200 మంది పరిసర గ్రామాల నుంచి నిత్యం బురదలో రావలసియున్నది. ఇంతేకాక గంపలగూడెం గోసవీడు మధ్యలో ఈ రోడ్డువెంట అమ్మిరెడ్డిగూడెంలో మిషన్ వారి మిడిల్ స్కూలు 3 వ ఫారంవరకు గత 4 సం॥లనుంచి నడుపబడుచున్నది. ఆ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థి, విద్యార్థినులుగలరు. వీరంతా రహదారి సౌకర్యము లేక బాధపడుచున్న వారే?.

దాదాపు పాతిక గ్రామాలలోని 20 వేల ప్రజల నిత్య జీవితానికి సంబంధించిన ఇటువంటి అతి ప్రధాన సమస్యపట్ల సంబంధము, బాధ్యతగల స్థానిక, ఉన్నతాధికారులు ఉపేక్ష వహించుట ప్రజలను వారి ఖర్మానికి వారిని వదిలిపెట్టుట వలె నున్నది.

ఈరోడ్డును మెటల్ చేసి, గోసవీడునుంచి తొండల గోపవరం వరకుగల 5 మైళ్ళు ఖమ్మం జిల్లా పరిషత్తు ద్వారాగాని, ప్రభుత్వముద్వారాగాని రోడ్డు వేయించిన ప్రస్తుతం మధిరె నుంచి యర్రుపాలెం వరకు ప్రభుత్వం ద్వారా వేయబడుచున్న పెద్ద రోడ్డునకు కలపిన తిరువూరు, నందిగామ తాలూకాలకు దగ్గర మార్గము ఏర్పడగలదు. ఇప్పుడు తిరువూరునుంచి నందిగామ రావలసియున్న యడల విజయవాడ రోడ్డున చుట్టు తిరిగి రావలసి వచ్చుచున్నది. గంపలగూడెం నుంచి గోసవీడు వరకుగల మట్టిరోడ్డు మెటల్ చేసి గోసవీడునుంచి తొండల గోపవరం వరకు 5 మైళ్లు పక్కా రోడ్డు వేసిన తిరువూరు, నందిగామ, మధిరె తాలూకా గ్రామాలకు చిరస్థిర సౌకర్యములు కలుగగలవు.

నైర్యతి ఆఫ్రికా భవిష్యత్తు

సమితికి అప్పగించబడాలని

డోనాల్డువాడే

లండన్, అక్టో 11

కామన్స్‌సభలో లిబరల్ పార్టీవిప్ డోనాల్డువాడే దక్షిణాఫ్రికా ప్రభుత్వం సమితికి నైరుతి ఆఫ్రికాను అప్పగించాలని కోరాడు. దక్షిణాఫ్రికా ప్రభుత్వం దీనికి అంగీకరించకపోతే బ్రిటన్ మరియు ఇతర కామన్ వెల్తు దేశాలుకామన్ వెల్తులో దక్షిణాఫ్రికా ఉండటానికి అంగీకరించరాదని ఇతను అన్నాడు.

నైరుతిఆఫ్రికాలో నల్లతెగలవారికి అన్యాయం జరుగుతున్నా బ్రిటన్ కామన్ వెల్తులో దక్షిణాఫ్రికా ఉనికిని సహించిన అది తుంతవ్యం కాబోదన్నారు వీరు.

సమితి ఎజెండాలో టిబెట్, అల్జీరియా సమస్యలు

న్యూయార్క్, అక్టో 11

సమితి ఎజెండాలో టిబెట్ అల్జీరియా సమస్యల చేర్చుటకు సమితి జనరల్ అసెంబ్లీ అంగీకరించినది. దీనిపై ఎట్టి ఆక్షేపణలు, చర్చలు జరుగలేదు.

లేఖావళి

ఉపాధ్యాయుల వేతనాలు

ఆర్యా!

మోమినిపేట సమితి ఉపాధ్యాయులకు యింతవరకు నూతన స్కేళ్లలో లభించవలసియున్న వేతనాలు లభించలేదు. సమితి అధికారుల నడిగినచో ఇంతవరకు పై అధికారులనుండి తగిన అధికార పత్రము లందలేదని తెలియజేయుచున్నారు. ఇందు విషయమై నేను గత మాసము డిప్యూటీ డైరెక్టర్ గారిని కలిసికొంటిని వారు వెంటనే తగుచర్యలు గైకొందుమని చెప్పిరి. కాని యింత వరకు తమకు దొరకవల్సిన మొత్తములు దొరకనందున ఉపాధ్యాయులు ఆందోళన జెందుచున్నారు.

ఇక్కడి ఉపాధ్యాయులలో కొందరు దసరా పండగకై అడ్వాన్సు (అప్పు)గా యివ్వగలందుకై పత్రములు సమర్పించిరి. కాని అవి అధికారులచే తిరుగగొట్ట బడినవి. వారు వాటికై సరియైన అధికారపత్రములు రాలేదని అందుకు తమ అశక్తతను తెలియజేసిరి. కావున అధికారులను తగుచర్యలకై ప్రార్థించుచున్నాను.

మా సమితియందు గత సంవత్సరపు పాఠశాలల ఖర్చుపద్దులు ఇంతవరకు లభించలేదు. ఇంటిఅద్దెలు(పాఠశాలలు నడచుచున్న ప్రయివేటు గృహములవి)లభించలేదు. అధికారుల నడిగిన పైనుండి అధికార పత్రములు రాలేదని చెప్పుచున్నారు. ఇంటి యజమానులు ఉపాధ్యాయులను ఒత్తిడి చేయుచున్నారు.

ప్రభుత్వమువారు నూతనముగా నియమించు ఉపాధ్యాయులను 45-120 గ్రేడులోనైనను రూ. 30 ప్రారంభ వేతనముగా నిచ్చుచున్నారు. వారికి కరువుభత్యము రు. 30 మాత్రమే. వీరి విద్యాయోగ్యత హెచ్. ఎస్. సి. వీరి మొత్తము వేతనము కలిపితే బంట్రోతు వేతనములతో దరిదాపుగా నున్నది. అదే యోగ్యత గలిగి తాత్కాలికముగానైన గుమస్తాగా చేరినచో ప్రారంభ వేతనము రు. 50 కరవుభత్యము రు. 34 ప్రభుత్వమువారు ఉపాధ్యాయుల యెడల, విద్యా విధానమందు ఇంత చూపు వ్యక్తము చేయుట దేశాభ్యున్నతికి భంగకరము. కావున పై కారణములన్నిటికి అధికారులు ప్రభుత్వముతగు చర్యలు గైకొనగలరని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

ఎం. వీరయ్య

కార్యదర్శి ఉపాధ్యాయ సంఘము

మోమినిపేట.

పోలీసు అధికారులకు విజ్ఞప్తి

ఆర్యా!

ఆంధ్ర ప్రభుత్వ పశుగణాభివృద్ధి శాఖ పాలసరఫరా ప్రారంభించుటచే పాల వ్యాపారులకు నష్టకష్టములు కలుగుచున్నవని చింతించు చుండగా "అగ్నికి వాయువుతోడు" అన్నట్లు హైద్రాబాద్ జిల్లాలలోనున్న గ్రామాలనుండి ప్రతిరోజు ప్రతివారు పాల బిందెలు సైకిళ్ళపైన కట్టుకొని తెచ్చుట పోలీసు అధికారులు కొన్ని సంవత్సరముల క్రిందట ఆటంక పరిచియుండిరి, కాని అప్పుడు యాదవ సమాజము తరపున ఒక ప్రతినిధి వర్గము ఆ నాటి పోలీసు కమీషనర్ అగు శ్రీ శివకుమార్ లాల్ తో కలసి అన్ని విషయములు చర్చించి ఒకనిశ్చయమునకువచ్చి ఒక రోజు సైకిళ్ళకు బిందెలు కట్టించి పోలీసు కమీషనర్ ఆఫీసునందు "పైరీలు" తీసుకొని సైకిల్ ఒక్కంటికి (శేర్లు 40 పాలు, రెండు బిందెలు) ఒక బిందె 15 శేర్లదిముందు, నేరొకటి 25 శేర్లది, వెనుక కట్టి తెచ్చుకొనవచ్చునని అనుమతి నొసంగిరి. కాని యిన్ని సంవత్సరములు గడిచిన పిదప తిరిగి యిప్పుడు పోలీసులు మార్గమధ్యమందు అచ్చట చ్చట గ్రామాలనుండి పాలబిందెలు తెచ్చు సైకిల్ వాండ్లను అడ్డగించి నానా అవస్థలు పెట్టుచున్నారని మాకు కొందరు పాల వ్యాపారస్తులు తెలుపుటయేగాక, మార్గమధ్యన పాల బిందెలతో ఆపిన సైకిల్ వాళ్ళనుపోలీసులు వదలేవరకు కొన్ని గంటలగుచున్నందువలన సమయము మించిన తర్వాత పాలు కాచుటచే చెడిపోయి నానా కష్టనష్టములకు గురియగుచున్నామనికూడ యాదవ మహాజన సమాజమునకు తెలుపుచున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇటువంటి ఆటంకములు బీదపాల వ్యాపారస్తులకు ముందు ముందు కలిగించకుండా పోలీసు వారికి ఆజ్ఞలు జారీచేసి పాల వ్యాపారస్తులను కాపాడ గలరని యాదవ మహాజన సమాజపక్షమున ప్రార్థించుచున్నాము.

ఇట్లు

గడ్డం మల్లయ్య

ప్రధాన కార్యదర్శి

యాదవ మహాజన సమాజము

71. మహాత్మాగాంధీ రోడ్

సికింద్రాబాద్.

నాగమయ్యకుంటవలన ప్రజలకు కష్టనష్టములు

ఆర్యా!

ఈ నాగమయ్యకుంట అడ్డిక్‌మెట్టు విద్యానగరము రాంనగరముల సమీపమునగలదు. ఈ కుంట వాననీటిచే నిండినది. అందులో చెట్ల ఆకులు, చెత్త మొదలగునవి చేరియుండుటచే మురికి దోమలు పెద్ద దోమలు రోగకారకములగు యితర క్రిమికీటకములుపుట్టి అచ్చటి ప్రజల బాధించుచున్నవి. అంటువ్యాధులురాగలసూచనలున్నవి. చిన్నపిల్లలు కుంటలోపడే అపాయము కూడగలదు. కుంటకు సమీపమందుగల బీద ప్రజల గుడెసెలలోకి కూడ నీరు వచ్చుచుండెను. ఇది ప్రతి సంవత్సరమున వచ్చుచుండెడి బాధ.

ఇందు మూలముగ మేము యీ నిరుపయోగకరమైన అంటు వ్యాధులకు మూలకారణమగు కుంటనుండి రక్షింపుమనివేడుచు హైద్రాబాదు పురపాలకసంఘపు అధికారులకు రెండు సంవత్సరములనుండి విధిగా కరపత్రముల ద్వారా తెలియ పరుచుచుంటిమి, అందుకుగాను పురపాలక సంఘపు కమీషనర్ గారు స్వయముగా వచ్చిచూచి వెడలిరి. కాని ఎట్టి చర్యగైకొనకుండిరి. కాబట్టి ప్రభుత్వమును యీ విషయమై తగుచర్య తీసుకొని ఈ కుంటలోని నీటిని తీయించి మూయించి మమ్ము అట్టిబాధనుండి రక్షింపగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

వి. శంకరయ్య

మండల కాంగ్రెస్ అడ్డిక్‌మెట్

మలిక్ మహమ్మద్ అలీఖాన్.

మానవుని రోదసిలోకి 450 కిలోమీటర్లు ఎత్తు వరకూ పంపటం సాధ్యమట

మాస్కో, అక్టోబరు 11

మానవుని రోదసిలోకి 100-450 కిలో మీటర్ల యెత్తువరకూ పంపగల స్థితిలో సోవియటుదేశము ఉన్నదని ఎకడమీషియన్ సొరైక్ సిస్కియన్ ప్రకటించారు.

విజ్ఞానశాస్త్రసాంకేతిక రంగాలలో సోవియట్ దేశము సాధించిన మహత్తర విజయాలు రోదసిలోకి మానవుని ప్రయాణానికి వీలును కల్పిస్తున్నాయి. మానవుణ్ణి సురక్షితంగా భూమికి తిరిగి తీసుకొనిరావచ్చునన్న విషయం కూడా ఇటీవలి రోదసీయాన ప్రయోగాలవల్ల తేలింది.

మానవుణ్ణి రోదసిలోకి పంపేముందు, శరీరంపైన వివిధరకాల రేడియేషన్ల ప్రభావము యెలాగుంటుంటో, ముఖ్యంగా అనువంశికంపైన వాటి ప్రభావం యెలాగుంటుందో పరిశీలించవలసి ఉంటుందని సినక్యన్ అన్నారు.

మానవ శరీరంపైన ధ్వనియొక్క ప్రభావం యెలాగుంటుందో ఇప్పుడు చాలా సమాచారం సేకరింపబడింది. రోదసి నౌకలలో "అకాస్టిక్ ఇన్సులేషన్"ను అమర్చినట్లయితే కేబిన్‌లో ధ్వని కొంత తక్కువగా ఉంటుందని యీసమాచారంవల్ల తేలుతున్నది.

రోదసీయానానికి నిగ్రహశక్తి, వ్యాయామం అవసరమని ఎకడమీషియన్ సినక్యన్ వ్రాశారు.

బడుగుదేశాలకు రష్యా సహాయం

10 వేల మిలియన్ రూబుళ్ళని ప్రకటన

మాస్కో, అక్టో 11

బడుగుదేశాలకు మొత్తం 10 వేల మిలియన్ రూబుళ్ళు (890 మిలియన్ స్టెర్లింగు) ఋణంగా రష్యా అందజేసినట్లు ఆఫ్రోఏషియన్ సంఘటన మహాసభలో మాట్లాడుతూ నిన్న రష్యా మంత్రిమండలి ఉపాధ్యక్షుడు మైఖేల్ మాలాంవ్ ప్రకటించాడు.

ఈ సభ నిన్న స్టాలినాబాదులో జరిగింది. రష్యా చేసిన యీ సహాయం ద్వారా ఆయా దేశాల్లో 800 పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు కాగలవని ఆయన అన్నాడు.

తెండర్ల కొరకు ప్రకటన

హైద్రాబాద్, అంబర్ పేటవద్ద రామంతపూర్ లోగల హైద్రాబాదు పాలీటెక్నిక్ యొక్క నూతన బిల్డింగుకు నీటిసరఫరా మరియు శానిటరీ పర్నాట్లు డైరెక్టు చేయుటకు "ఎ" తరగతి రిజిష్టరు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 22-10-1960 మధ్యాహ్నం 12-0 గం. లకు ప్రిన్సిపాల్‌కు అందునట్లు పంపవలెను. అట్టివాటిని అదేరోజు సా॥ 1-0 గం. హాజరయిన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

ప్లానులు షెడ్యూళ్ళును ఖుర్షీద్ జా బారాదరి, పాగంగ్, హైద్రాబాద్‌లోని కార్యాలయమునుండి రు. 1/- చెల్లించిన ఆఫీసు పనిదినము వేళలలో పొందవచ్చును.

ప్రిన్సిపాల్,

హైద్రాబాద్ పాలీటెక్నిక్.

ఖుర్షీద్ జా బారాదరి, పాగంగ్,

హైద్రాబాద్.

రూప

6 బి. హెచ్. పి. క్యూడ్ ఆయిల్ ఇంజన్

మహారాష్ట్ర మరియు గుజరాత్ ప్రభుత్వముచే

తాగై జాబితా అంగీకరించబడినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

BOMBAY MERCANTILE CORPORATION

211, Nagdevi Street, P. O. Box No 3067, BOMBAY-3.

కావలెను

ఆంధ్ర, మైసూరు రాష్ట్రములలో డిస్ట్రిబ్యూటర్లు.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో చేయండి.



జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

14 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్ వారి: **అభిమానమ్**

తా: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, చలమ్, సావిత్రి, కన్నాంబ, కృష్ణకుమారి.

ఆఖరిరోజు! **కమల్**- హైదరాబాదు.

నేడే చూడండి: **శ్రీశాయ్ టాకీస్**- బొల్లారం

ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు భారత్- కరీంనగర్.

(Nima) —రాజశ్రీ విడుదల.

ఇంపైన శివ సంయుక్త వారము

జోహార్ ఫిలిమ్సు

బేవఖూఫ్

తా: కిషోర్ కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ.ఎస్. జోహార్,

దిల్‌షాద్ హైద్రాబాద్. లిబర్టి హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 6-15 మరియు 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

సిటాడల్స్

ముగ్గురు వీరులు

(తెలుగు)

దర్శకత్వం: జోషిఫ్ తిలక్ (జూనియర్)

సంగీతం: టి. ఆర్. పాప

అలంకార్- సికింద్రాబాదు

Nima) ఆటలు: 6-0 మరియు 9-30

దిగ్విజయమైన 4 వ సంయుక్త వారము

పి. వి. వి. యస్. యం. వారి

భక్తి విక్రమార్క

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచలకుమారి, రీటా,



దీపక్ మహల్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అజంతా సికింద్రాబాదు. ఆటలు: 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్

శ్రీ ప్రభాత్ నిజామాబాద్.

ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

కుచేల – సుచేల

BINNY-a great name in textiles

బిన్నీ-గుడ్డలలో గొప్ప పేరు

ప్రతీ ఏటా బిన్నీస్ సుమారు 90 మిలియన్ గజాల బట్ట తయారు చేస్తున్నారు. ఇవిగో వాటిని కొన్ని రకాలు.

షర్టింగులు – కాకీ డ్రిల్లులు – చలువచేసిన మరియు రంగు డ్రిల్లులు ఆంటీక్రిజ్ సూటింగులు–టర్నౌరులు–యూనియన్ ఫ్యాబ్రిక్స్ – తువ్వాళ్లు – శిల్కు చీరలు – రగ్గులు వగైరా.

గమనించండి:–మీకు కావలసిన బిన్నీ బట్టలన్నీ మా కంట్రోల్ ధరలకు అనుమతి పొందిన "బిన్నీస్ స్టాకిస్ట్స్" అని సైనుబోర్డు పెట్టిన వారిదగ్గర దొరుకును. →

QUALITY FABRICS

BINNY & CO. (MADRAS) LTD.

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

బెంగళూర్ ఉలెన్ కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కంపెని (మద్రాసు) లిమిటెడ్

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, అక్టోబర్ 11

ప్రారంభము	31.	34
ముగింపు	31.	38

దీపావళి అమ్మకమునకు
కాగితపు సంచులు
సంప్రదించండి :
బాంబె పేపర్ బ్యాగ్ కం.
కమాల్ ఖాన్ దేవిడి,
బేగంబజార్ - హైద్రాబాద్.
(A. A.)

గొప్ప అంత్య వేలం

త్రూప్ బజార్ లో హిందుస్తానీ గల్లీ యెదుట 5-1-556 నెంబరుగల నవీన పద్ధతులప్రకారము కట్టబడిన విశాలమైన బంగళా 16-10-1960 తేది ఉ॥ 10-00 గంటలకు వేలం చేయబడును.

సూఫీ బ్రదర్స్,
ప్రాపర్టి ఆక్షనీర్స్
అగాపుర, హైద్రాబాద్.
(A. A.)



మనస్సు కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, అక్టోబర్ 11
(క్వింటల్ ధరలు)

	రు, న,	రు. 0.
నానకరాంలు	57-25	63-50
గర్కలు	55-25	57- 25
పాలకుర్లు	58-75	60-25
24 నంబర్లు	64-25	66-25
బంగారుతీగెలు	61-50	65-50
గుజ్జులు	61-50	63-50
గొట్టెబియ్యం	51-75	53-50
కునుమబియ్యం	59-00	60-00
దొడ్డు బియ్యం	55-50	57-50
నెంబర్లు కొ॥	57-25	60-00
సాంబర్లు పా॥		
కొత్తసాంబర్లు	65-25	73-25
నూకలు	39-25	45-50
బన్సిగోధుమలు	60-75	67-00
కుస్మలు	55 50	58-0
కందులుపెద్దవి కొ॥	43-00	46-50
కందులు చిన్నవి కొ॥	39-50	42-00
మినుములు	42-00	46-50
సెనగలు	46-50	47. 25
బెల్లం	40-25	48-25
పెసెళ్ళుకొ॥	42.00	45-00
తెల్లజొన్నలు	45-50	47-50
పచ్చజొన్నలు	37-50	41-00
మిరపకాయలు	110-00	213-00
పసుపు	108-00	118-00
ఉల్లిగడ్డ కొ॥	17-00	21-00
చింతపండు కొ॥	66-00	100-00
నల్లవులవలు	38-50	40-00
తెల్లనువ్వులు	115-00	120-00
సద్దలు		
పెద్ద కందిపప్పు	67-00	69-50
చిన్న కందిపప్పు	58-00	60-75
సెనగపప్పు	53-50	55-25
పెసరపప్పు	65-00	68-00
చునుప పప్పు	62-50	64-30
ఆముదాలు	65-25	66-00
లంకపింది	42-00	42-50
ఇలాతికాయ చి॥	71-00	79-50
యెల్లనువ్వులు	107-00	108-00
యెల్లకొబ్బర్లు		
అల్లం	44-50	53-5
యెల్లిగడ్డ	35-75	49-25
పల్కునూనె	214-25	
ఆలుగడ్డ	35-75	40-25
ధనియాలు	111-50	115-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్
చిట్ టెండరు నోటీసు తేదీ పొడిగింపు

క్రింద నుదహరించిన పనుల టెండర్లు తీసుకొను తుది తేదీ 5-10-60 నుండి 25-10-60 మధ్యాహ్నము 3-00 గం॥ వరకు పొడిగింపబడినది.

కావున టెండరు ఫారములు 17-10-60 నుండి 24-10-60 ఆఫీసు పనిచేయు కాలములో ప్రభుత్వ సెలవులు మినహా అమ్మబడును.

తదితర నిబంధనలు లోగా ప్రచురించిన నోటీసు ప్రకారమే ఉండును.

1. అప్రోచ్ రోడ్డు టు స్వర్ణప్రాజెక్టు, ఆదిలాబాద్ జిల్లా.
2. నాగారం- బూర్గంపాడు రోడ్డు నిర్మాణములు (వరంగల్ జిల్లాలోని భాగము)

పి. చంద్రరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్.

జనసంఘ కార్యవర్గ సమావేశము

హైద్రాబాద్, అక్టో॥11

ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యవర్గ సమావేశము ఈ నెల 15, 16 తేదీల్లో నరసరావుపేట (గుంటూరు)లో రాష్ట్ర శాఖాధ్యక్షుడు శ్రీ జె.వి. నారాయణ అధ్యక్షతన జరుగును.

సుల్తాను బజారు ఉన్నత పాఠశాల హిందీ సారస్వతసమితి

సుల్తాన్ బజారు ఉన్నత పాఠశాల హిందీ సారస్వత సమితి ప్రారంభోత్సవం అక్టోబరు 8 వ తేది మధ్యాహ్నము 12.30 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమి అధ్యక్షులగు శ్రీ గోపాల్ రావ్ ఎక్బోటేగారిచే ప్రారంభింప బడెను.

నాడు జరిగిన సభకు శ్రీ కోటంరాజు వెంకటేశ్వర్ రావు (ప్రధాన ఉపాధ్యాయులు) అధ్యక్షత వహించారు.

ఈ సమితి అధ్యక్షుడగు శ్రీ ఎన్. బి. నర్సింహ్మ యీ సమితి యొక్క గత సంవత్సర నివేదిక మరియు యీ సంవత్సరం చేయుచున్న కార్యకలాపములను వివరించారు.

హిందీ పండితుడు శ్రీ లక్ష్మణ్ లాల్ శ్రీ ఎక్బోటేను పరిచయము చేశారు.

సహస్రావధానం

స్వస్తిశ్రీ శార్వరి కార్తీక శుద్ధ విదియ, తదియ, శని, ఆదివారములకు సరియైన అక్టోబరు 22,23 తేదులలో యాదగిరి గద్వాలాది సంస్థాన విద్వత్కవులునూ, సహస్రావధాన చతురానన పంచానవాది బిరుదాంకితులునగు శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిచే కృష్ణదేవరాయ ప్రగంధాలయము (సుల్తాన్ బజారులో) సహస్రావధానము జరుపుదురు. శ్రీ పప్పు సోమసుందరంగారు అధ్యక్షత వహించెదరు.

మధ్యాహ్నం 3 గంటలనుంచి కార్యక్రమం ప్రారంభము కాగలదు.

'పరిస్థితులెలా రూపొందేవీ వేచిఉండి చూడాలి'

ఢిల్లీ నుండి తిరిగివచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావన

హైద్రాబాదు. అక్టో 11

యూనిటీ ఫ్రంట్ నాయకుడు, రాష్ట్రార్థిక మంత్రి అగు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యీవేళ ఢిల్లీ నుండి తిరిగివచ్చారు.

ఏదైనా రాజీ పరిష్కారం కుదిరిందా అన్న ప్రశ్నలకు ఆయన దాటవేస్తూ ఇలా అన్నారు: పరిస్థితులు ఏవిధంగా రూపుదాలుస్తాయో వేచి ఉండిచూడాలి. ప్రస్తుతం నేను చెప్పేదేమీలేదు. ఈవిషయంలో ఏది బయటపెట్టరాదని మేము కూడా ఒప్పుకున్నాం"

.....

50 వేలయేండ్లక్రిందటి మానవ అస్థి పంజరాలు

ఇరాక్‌లో అమెరికన్ పురావస్తు తత్త్వవేత్తల కృషి ఫలితం

వాషింగ్టన్, అక్టో 11

అమెరికన్ మానవ శాస్త్రవేత్తలు ఉత్తర ఇరాక్‌లో ఒక కొండ గుహ దగ్గర ఐతిహాసిక పూర్వ యుగానికి సంబంధించిన నియండర్టాల్ జాతి మానవ అస్థి పంజరాలను మూడిటిని 26 మందిని పాతిపెట్టబడిన ఒకశ్మశాన వాటికను కనుగొన్నారు.

50,000 సంవత్సరాలనాడు కొండ గుహల్లో నివసించినవాళ్ళ జనాభా ఎంతో తెక్క కట్టటానికి ఇన్ని అస్థి పంజరాలు ఒకే చోట దొరకటంఎంతో ఉపయోగమని అనుకొంటున్నారు.

గత వేసవిలో వీటిని కనిపెట్టటము జరిగింది. ఈ విషయాన్ని అమెరికా నేషనల్ సైన్సు ఫౌండేషన్ ఇక్కడ ప్రకటించింది. గ్రాంటుల సహాయంతో పనిచేస్తున్న సంస్థ ఇది.

కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన ఒక పురాతత్త్వ వేత్తల దంపతుల నాయకత్వాన పనిచేస్తున్న ఈ మానవ శాస్త్రజ్ఞుల బృందం అప్పటి ఖర్జూరపు చెట్టు పుప్పొడి సమూనాను అప్పటి ముతక రకపు గోధుమ సమూనాలను కూడా కనుగొన్నది. వీటిని బట్టి ఈనియండర్టాల్ జాతిమనుషులు చేసిన పురాతన యుగపు వ్యవసాయ విధానమేమిటో తెలుసుకోటానికివీలు కలుగుతుంది. అప్పటి మనుషులు నిర్మించుకొన్న ఒక గ్రామాన్నికూడా వీరు కనిపెట్టారు. దీన్నిబట్టి ఈపురాతన యుగపు మనుషులు చేసేవి కాలాలలో గ్రామాలలోనూ, శీతాకాలాలలో కొండ గుహలలోనూ నివసించేవారని తెలుతుంది.

ఇప్పటికి గొర్ల కాపరులు ఉపయోగిస్తున్న ఈ గుహ బాగ్దాద్ నగరానికి 250 మైళ్ళు ఉత్తరంగా షానిదార్ అనే గ్రామం దగ్గర ఉన్నది. ఈగుహ దగ్గర 1957 లో నియండర్టాల్ జాతి మానవులు అస్థిపంజరాలు మూడు దొరికినవి.

ఇప్పుడు కొత్తగా దొరకినవి. దాదాపు పూర్తి అస్థి పంజరాలని ఈ బృందం నాయకుడూ, కొలంబియా విశ్వ విద్యాలయంలో మానవ శాస్త్రములో అసిస్టెంటు ప్రొఫెసరు అయిన డాక్టర్ రాల్ఫ్ సోలెకి చెప్పాడు. ఈయన భార్య డాక్టర్ రోజ్ ఎల్ సోలెకి స్మిత్సోనియన్ ఇన్‌స్టిట్యూట్, ఫిలడెల్ఫియా అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రతినిధి.

ఇప్పుడు దొరకిన అస్థి పంజరాల కాలం 45,000 – 70,000 సంవత్సరాల మధ్య ఉంటుందని కార్బన్ డేటింగ్ సహాయంతో అంచనావేశారు. ఈ మనుషులందరూ కొండకూలి చనిపోయి ఉంటారని డాక్టర్ సోలెకి అన్నారు.

వీటినినీయండర్టాల్ అస్థి పంజరాలు అని అనటానికికారణం, మొట్టమొదట ఇటువంటి వాటిని 1856 లో జర్మనీలో నియండెర్టాల్ లోయ దగ్గర ఒక గుహలో కనుగొనటం జరిగింది. తర్వాత నూరు సంవత్సరాల అనంతరం ఇటువంటి నమూనాలను మధ్య పాశ్చ్యంలో కొన్నిప్రాంతాలలోనూ ఐరోపాలో, తూర్పు అమెరికాలో అన్ని ప్రాంతాలలోనూ కనుగొన్నారు.

విశాల పరపతి సహకార సంఘం

దేవరకొండ, అక్టోబర్ 11

తేది 2-10-60 విశాల పరపతిసహకార సంఘం మహాసభ శ్రీ లక్ష్మీనరసింహ్మారెడ్డిగారిఅధ్యక్షతన సమావేశం జరిగినది.

నూతన కార్యవర్గసభ్యులు ఈక్రింది వారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు:

1) లక్ష్మీనర్సింహ్మారెడ్డిగారు, అధ్యక్షులు, 2) శ్రీ అబ్దుల్ సత్తార్ గారు ఉపాధ్యక్షులు, 3) శ్రీ కొండలురావు అడ్వకేటు సభ్యుడు, 4) శ్రీ రంగారెడ్డి గారు సభ్యుడు. 5) శ్రీ రంగారావుగారు సభ్యుడు. 6) నేతాల నరసింహులుగారు సభ్యుడు. 7) ఏనుగబుచ్చయ్యగారు సభ్యుడు. 8) హేములా సభ్యుడు.

2) వార్షికరిపోర్టు 1959 – 60 మరియు 1960 – 61 బజెటు ఏకగ్రీవముగా ఆమోదించినారు.

బాలల కళాప్రదర్శనము

1961 జనవరిలో జరుపుటకు రోటరీక్లబ్‌చే సన్నాహం

హైద్రాబాద్, అక్టోబర్ 11

హైద్రాబాదు రోటరీ క్లబ్ వారు 1961 జనవరి నెలలో గ్రేటర్ హాయిద్రాబాద్‌లోని బాలల కొరకు (ఆర్టు ఫెస్టివల్) "కళోత్స"వాన్ని జరుపనున్నారు. ఇందులో 2 వేల మంది పిల్లలు పాల్గొనెదరని ఆశింపబడుచున్నది.

పిల్లలలో సృజనాత్మక కళాభిరుచులను పెంపొందించుటకుద్దేశింపబడిన ఈ పోటీలో 8 నుండి 12 ఏండ్ల వయస్సుగల బాలబాలికలు పాల్గొనవచ్చు.

ఈ విషయంలో కార్యక్రమాన్ని రూపొందించుటకు యేర్పరచబడినఉపసంఘం నిన్న సాయంత్రం రిట్జు"హోటల్"లో సమావేశమయినది. డా॥ రాంభండారి (రోటరీక్లబ్ మాజీఅధ్యక్షుడు), శ్రీ యుతులు పి. ఎల్. భండారి (రోటరీ క్లబ్ అధ్యక్షుడు), వి జి. పన్‌వాల్‌కర్, నరేంద్ర లూథర్ (సమాచార, పౌర సంబంధ శాఖ డైరెక్టర్) వామన్ రావు (విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్) సి. వి. డి. మూర్తి (సాంకేతిక విద్యా డైరెక్టర్) రాఘవరావు (ఆల్ ఇండియా రేడియో) శ్రీమతి కమలా భండారి మొదలగువారు ఈ ఉపసంఘములో కలరు.

శ్రీ కె. సి. మెహతా సమావేశకుడుగా వున్న ఈ సంఘం కార్యక్రమాన్ని విజయవంతమొనర్చుటకు వివిధాంశాలను చర్చించినది.

ఈ రోటరీ క్లబ్‌చే 1959 లో జరుపబడిన ప్రథమ పర్యాయము కళాప్రదర్శన పోటీలో 1500 బాలబాలికలు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో పట్టుబడిన బియ్యం

వర్తకులకు సూరిటీ బాండులపై స్వాధీనం చేయుటకు జడ్జి తీర్పు

హైద్రాబాద్, అక్టో 11

ఆంధ్ర కోస్తా జిల్లాలలోని వివిధ రైల్వే స్టేషన్‌లనుండి నిజామాబాద్ రైల్వే స్టేషన్‌కు 1960 జనవరిలో ఎగుమతి చేయబడిన 5700 బియ్యపు బస్తాల నిర్నిబద్ధంగా వాని అసలు దారులకు ఇచ్చివేయ వలయునని సికింద్రాబాద్ రైల్వేల స్పెషల్ మెజిస్ట్రేటు ఇచ్చిన ఉత్తర్వుపై ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెట్టుకున్న ఒక క్రిమినల్ రివిజన్ పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ అనంత నారాయణ అయ్యర్ విచారించారు.

దక్షిణ మండల రైల్వే బుకింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఈ బియ్యం ఎగుమతి చేయబడినవని రైల్వే పోలీసు వానిని లాగుకున్నారు. రైల్వే స్పెషల్ మెజిస్ట్రేటు ఈ బియ్యాన్ని కంట్రోలు ధరకు ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సప్లైస్ డైరెక్టర్‌కు విక్రయింప వలసినదిగా ఆదేశించారు. దీనిపై వర్తకులు హైకోర్టుకు రివిజన్ పిటిషన్ల పెట్టుకున్నారు. హైకోర్టు ఆ బియ్యం స్టాకును వర్తకులకు ఇవ్వవలసినదిగా రైల్వే మెజిస్ట్రేటుకు ఆదేశించినది. దీనిపై హైకోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రివిజన్ పిటిషన్ల పెట్టారు. హైకోర్టు న్యాయమూర్తి బియ్యం విలువకుతగ్గ సూరిటీ బాండుల అందచేసి వర్తకులు వానిని స్వాధీనం చేసుకొన వచ్చునని తమ తీర్పులో చెప్పారు. తహసిల్దార్ పోదాకు తక్కువ కాని రెవెన్యూ అధికారులనుండి వర్తకులు సాల్వెన్సీ సర్టిఫికెట్‌ల దాఖల్ చేయవలసి ఉంటుంది.

చంచలగూడ ఆజాద్ స్మారక సంఘం

చంచలగూడాలోని ఆజాద్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎం. ఏ. ఖలీల్ అక్మల్ ఎన్నికయ్యాడు. ఎన్నికైన ఇతర కార్యకర్తలు; ఖాజా మొయినుద్దీన్ (ఉపాధ్యక్షుడు) సయ్యద్ షఫీఉద్దీన్ అహ్మద్ అఫ్సర్ (కార్యదర్శి). సయ్యద్ హాషిం (సంయుక్త కార్యదర్శి), సయ్యద్ యూసుఫుద్దీన్ (క్రీడా కార్యదర్శి).

ఉషా

మిషనుపై ఉల్లాసంగా
కుట్టవచ్చును
ఇండియాలో ఉత్తమమైన
కుట్టుమిషను



నగదు లేక వాయిదాల పద్ధతిపై పొందగలరు.

తయారుచేయువారు:-
ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., కలకత్తా.

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-
మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

-: డిస్ట్రిబ్యూటర్లు :-

—నథూలాల్ జి—

గన్‌ఫౌండ్రి. హైద్రాబాద్ ఫోన్: 5118	రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6415.	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.	నిజాంషాహి రోడ్, హైద్రాబాద్.

(A. A.)

గొప్ప వేలం అమ్మకం

"స్విట్ ఆబర్న్" అను పేరుతో గల నం. 3-1-335 బిల్డింగ్- ఖాళీ స్థలం, బాట్ హౌసులతో సహా, హెచ్. ఎం. సి. గార్డెన్‌కు ఎదురుగా చాదర్ ఘాట్ వంతెన వద్ద కలదు- 1960 అక్టోబరు 16 ఆదివారం ఉదయం 10 గంటలకు వేలం చేయబడుతుంది. ఈ భవనం 5600 చదరపుగజాల స్థలంలోఉంది. అన్ని నవీనసౌకర్యాలూ ఉన్నాయి; హాస్టళ్లకు, హోటళ్లకు, సినిమాహాలుకు, కార్యాలయాలకు చాల అనువుగా ఉంటుంది.

సంప్రదించండి :
బద్రి విశాల్
ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్లు, సుల్తాన్ బజారు, హైద్రాబాద్.
డొమినియన్ ఆక్షన్ హాల్ యజమానులు.

రేపే మ॥ 2-30 నుండి ప్రారంభం
ప్రతి కుటుంబమును ఆకర్షించు అత్యుత్తమ గాథా చిత్రము.
ఎమ్. వి. పిక్చర్స్ వారి

* మాంగల్యమ్ *

(తెలుగు)

కా॥ కాంతారావు, దేవిక, రాజనాల తదితరులు.
దర్శకత్వము: వి. ఎస్. నారాయణ.
ఒకే పర్యాయం:

కమల్ హైద్రాబాదు | అలంకార్ సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
మరియు మార్కండేయ - వరంగల్.
పిక్చర్ పాలెస్ - నిజామాబాద్.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
రాజశ్రీ విడుదల.

'ఇంటికో బహుమతి' వారము



ఒక నేషనల్ ఎక్కో రేడియోతో
మీ యింటిని సంగీతముతో కలకలలాడేలా చేసుకోండి

మీ కుటుంబములోని వారు రోజూ గంటలతరబడి సంగీత కార్యక్రమములను విని ఆనందించుటకు ఈ పండుగ సమయములో వారికి ఒక చక్కని ఆల్-వేవ్ నేషనల్-ఎక్కో రేడియోను కానుకగా యివ్వండి! మీ నేషనల్-ఎక్కో డీలరువద్ద యీ సొగసైన మోడలులను నేడే చూడండి!



మోడలు యు-717: 8 విధములుగా పనిచేసే 5 నోవల్ వాల్వులు, 3 బ్యాండులు, ఎసి/డిసి సెట్. గోధుమరంగు బేక్‌లైట్ క్యాబినెట్. రు. 250/-



మోడలు బి-717: 6 విధములుగా పనిచేసే 4 నోవల్ వాల్వులు, 3 బ్యాండులు, డ్రై బ్యాటరీ సెట్. గోధుమరంగు బేక్‌లైట్ క్యాబినెట్. రు. 250/-



మోడలు ఎ-744: 9 విధములుగా పనిచేసే 6 నోవల్ వాల్వులు, 4 బ్యాండులు, ఎసి సెట్. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్. సొగసైన మోడర్న్ క్యాబినెట్. రు. 415/-



మోడలు బి-751: మోడలు ఎ-744 ట్రాన్సిస్టరైజ్ చేయబడిన బ్యాటరీ సెట్. 9 విధములుగా పనిచేసే 8 ట్రాన్సిస్టర్లు, 4 వాల్వులు. రు. 425/-



మోడలు 730: 9-విధములుగా పనిచేసే 6 నోవల్ వాల్వులు, 8 బ్యాండులు, 'మేగ్ని-బ్యాండ్' ట్యూనింగ్. పాలిష్‌చేయబడిన కర్ర క్యాబినెట్. మోడలు ఎ-730 ఎసి సెట్, యు-730 ఎసి/డిసి సెట్. రు. 495/-



మోడలు ఎ-731: 10 విధములుగా పనిచేసే 7 నోవల్ వాల్వులు, 8 బ్యాండులు, ఎసి సెట్. స్పష్టమైన ధ్వని, ట్యూన్డ్ ఆర్.ఎఫ్. స్టేజ్. శ్రేష్ఠమైన విసిర్డ్ క్యాబినెట్. రు. 625/-

అన్ని ధరలూ నెట్: స్థానిక పన్నులు అదనము.
మా అధికారముపొందిన నేషనల్-ఎక్కో రేడియో డీలర్లవద్దనే కొనండి!

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి
—అవి మాన్‌హూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • మద్రాసు • కలకత్తా • పాట్నా
ఢిల్లీ • బెంగుళూరు • సికిందరాబాదు

అధికారం పొందిన డీలర్స్:

(1) కాళిదాస్ రేడియోస్
సుల్తాన్‌బజార్, హైద్రాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్
6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) హైదరాబాద్ రేడియో హౌస్,
అబిడ్ రోడ్, ఫోన్; 4178.

1938 సం॥ నుండి "ఎక్కో" రేడియోలకు నియమింపబడిన డీలర్స్:

6 వ సంయుక్త వారము
అశ్వరాజ్ వారి

దీపావళి

(నరకాసుర వధ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి

సాగర్ హైద్రాబాదు | చిత్రా సికింద్రాబాదు

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
మరియు లక్ష్మి- వరంగల్

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) —పూర్ణా విడుదల

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd. At the Golkonda Printing Press Hyderabd (A. P.)